VASAVI
GROUP
You dream. We deliver.

TELANGANA KESARI TELUGU DAILY
RNI No.APTEL/2009/29307

# తెలంగాణ కేసరి

తెలుగు దిన పత్రిక

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
GOLD | DIAMOND | PLATINUM | SILVER
General Bazar 9912010888 | Panjagutta 7893800555 | Kukatpally 9154900642
Dilsukhnagar 9121022262 | Chanda Nagar 8712690020 | Suchitra Circle 8712690030
www.manepally.com • online@manepally.com

ఆదివారం 10- 11 - 2024 హైదరాబాద్ | సంపుటి: 17 సంచిక: 262 | పేజీలు : 12 | వెల : 4/-

## రైతులారా.. అధైర్యపడొద్దు

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్



రైతులు అధైర్యపడొద్దని, పంటలకు మద్దతు ధర ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ ఆఖరిలోపు పెండింగ్‌లో ఉన్న రూ.13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామన్నారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. డిసెంబర్‌లో గ్రూప్-1 అభ్యర్థులకు నియామక పత్రాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

## సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 10న (రేపు) మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించనున్నారు. రేవంత్ రెడ్డి ఆదివారం కురుమూర్తి స్వామిని దర్శించుకోనున్నారు. అధికారులు సీఎం పర్యటనకు అన్నీ ఏర్పాట్లు చేశారు. కురుమూర్తి స్వామిని దర్శించుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి కురుమూర్తి ఘాట్ రోడ్డు ఎలివేటెడ్ కారిడార్ కు

2లో

## డిసెంబర్9 లోపు రైతు రుణమాఫీ



తెలంగాణ కేసరి ప్రతినిధి- నల్లగొండ


డిసెంబర్ 9లోపు పూర్తిగా రైతు రుణమాఫీ చేస్తామన్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రామన్నపేటలో కొత్త మార్కెట్ భవనాన్ని ప్రారం భించారు మంత్రి తుమ్మల. బీఆర్ ఎస్ ప్రభుత్వం హాయాం కేంద్రంనుంచి వచ్చే సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం వల్లే సహకార సంఘాలు నష్టపోయా యన్నారు.రైతు

2లో

## ప్రధాని అబద్ధాలు చెప్పడం మానుకోవాలి



ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారు. ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా.



తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

%ముంబయి: మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం రేవంత్‌రెడ్డి ముంబయి వెళ్లారు. అక్కడి పీసీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణాలు మాఫీ చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.17,829 కోట్లు రుణమాఫీ చేశాం. ఇందుకు సంబంధించి వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధం.తెలంగాణలో 10 నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారు. ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చింది

తెలంగాణ కేసరి ప్రతినిధి- సిద్దిపేట:

ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని ప్రజలు చెబుతున్నారని తెలిపారు.సిద్దిపేటలో పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం..కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు

## బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

కులగణనకు బీజేపీ అనుకూలమా కాదా ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన



## తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ...




ప్రపంచంలో10 కోట్ల సభ్యులు కలిగిన ఏకైక పార్టీ బిజెపి... సభ్యత్వ నమోదు, యాక్టివ్ మెంబర్షిప్, సంస్థాగత ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలి.. మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు...

కరీంనగర్ - తెలంగాణ కేసరి ప్రతినిధి

ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా , దాదాపు 10 కోట్ల 50 లక్షల సభ్యులు కలిగిన ఏకైక పార్టీగా నేడు అవతరించిందని మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని ఎల్ఐసి భవన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిజెపి సుపరిపాలనను ప్రజలంతా అర్థం చేసుకొని , పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 30 లక్షల పైచిలుకు సభ్యత్వ నమోదు జరిగిందని, ఇందులో కరీంనగర్ జిల్లా టాప్ ప్లేస్ లో ఉందన్నారు. నాయకులు కార్యకర్తల , పోలింగ్

2లో

## ఆర్టికల్ 370 అంటే కాంగ్రెస్‌కు ఎందుకంత ప్రేమ?



నాందేడ్: మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు.ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. ఆర్టికల్ 370)ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడుతోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతి కూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని

2లో

తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
ఆదివారం 10 నవంబర్ 2024

## ఆర్టికల్ 370 అంటే కాంగ్రెస్‌కు ఎందుకంత ప్రేమ?: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

తీసుకొస్తుందన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడ అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యాంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు.అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

## తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ...

మొదటిపేజీ తరువాయి

బూత్ స్థాయి బాధ్యుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. మళ్లీ 2030 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉండదని, అందుకే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలన్నారు. అలాగే యాక్టివ్ మెంబర్షిప్, సంస్థగత ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. పార్టీ మెంబర్షిప్ కోసం కృషి చేసిన వారికే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి.శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తులవెంకన్న, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, జానపట్ల స్వామి జిల్లా, మండల బాధ్యులు , సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో నవంబర్ 14 నుంచి కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలు: భట్టి

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిట సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు.దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. "ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం" అని తెలిపారు.

## బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

మొదటిపేజీ తరువాయి

సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం)గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు."బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి" అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోము.. "మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

## నవంబర్ 10న సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేస్తారు. ఈమేరకు సీఎం పర్యటన షెడ్యూల్ ను మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఉదయం పది గంటటకు బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి.. 11 గంటలకు కురుమూర్తి ఆలయానికి చేరుకుంటారు.

## డిసెంబర్9 లోపు పూర్తిగా రైతు రుణమాఫీ: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


మొదటిపేజీ తరువాయి

పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామన్నారు. రైతులు తేమ లేకుండా ధాన్యం, పత్తిని తీసుకురావాలని కోరారు. సహకార సంఘాల అధ్యక్షులు, రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని అమ్ముకునేందుకు మిల్లర్లు సహకరించాలని కోరారు. వడ్ల కొనుగోలు విషయంలో మిల్లర్స్ మాట్లాడి వారికి మిల్లింగ్ ఛార్జీలు పెంచామన్నారు. ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామన్న ఆయన. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో ఎక్కువరుణమాఫీ చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు మంత్రి తుమ్మల. పెండింగ్ లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారావు.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

**6 గ్యారంటీల అమలుపై తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా?**
**నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పిస్తారా?**
**కాంగ్రెసోళ్లను కూడా నక్సలైట్లు దారుణంగటా చంపిన విషయం మర్చిపోయారా?**
**సభ్యసమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నట్లు?**
**తక్షణమే విద్యా కమిషన్ ను రద్దు చేయాలి**
**ప్రజాస్వామ్యవాదులారా.... కమిషన్ రద్దు కోసం రోడ్డెక్కండి**
**తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను ఎప్పుడో మర్చిపోయారు?**
**జనం కష్టాల్లో ఉన్నా ఫాంహౌజ్ కే పరిమితమైనోడిని లీడర్ గా గుర్తిస్తారా?**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్**
**కరీంనగర్ లో కార్యకర్తలతో కలిసి 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి**
**సినిమా యూనిట్ ను అభినందించిన బండి సంజయ్**

కరీంనగర్ - తెలంగాణ కేసరి ప్రతినిధి



తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీల అమలు, రుణమాఫీ, 6 గ్యారంటీలపై తెలంగాణలో ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించి సభ్య సమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నారని నిలదీశారు. ఆనాడు నక్సలైట్లను కాంగ్రెస్ నాయకులను కూడా దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ లోని మమతా థియేటర్ లో బీజేపీ కార్యకర్తలు, ఏబీవీపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన సినిమా హీరో రాకేశ్ వర్రె, దర్శక, నిర్మాతలు, సినిమా యూనిట్ సభ్యులను అభినందించారు. అనంతరం వారితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఎవరేమన్నారంటే..టైగర్ జితేందర్ రెడ్డి మూవీని చూసే అవకాశం కలిగింది. నేను చిన్నప్పుడు చదువుకునే సమయంలో దేశం కోసం బలిదానాలు చేసిన ఏబీవీపీ విద్యార్థుల చరిత్రను తెలుసుకున్న. వాళ్ల త్యాగాలు వృధా కాకుండా దేశం కోసం పనిచేయాలని నేను కూడా ఏబీవీపీలో పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన. ఆనాడు ఒక్క కార్యకర్త బలిదానమైతే... వందల మంది కార్యకర్తలు పుట్టుకొచ్చారు. జితేందర్ రెడ్డి బలిదానంతో వేలాది మంది పుట్టుకొచ్చారు. నక్సలైట్లు చంపుతారని తెలిసినా ఏనాడూ ఏ కార్యకర్త భయపడలేదు. నమ్మిన సిద్ధాంతం, ధర్మం కోసం పోరాడిన చరిత్ర ఏబీవీపీదే. దేశంలో ఏ నాయకులు జాతీయ జెండా కోసం బలిదానం కాలేదు... జాతీయ జెండా కోసం బలిదానమైన వ్యక్తులు మిలటరీ సైనికులు. ఏబీవీపీ కార్యకర్తలు మాత్రమే. జితేందర్ రెడ్డి బాడీలో బుల్లెట్లు దిగిన తరువాత



'భారత్ మాతాకీ జై' నినాదం. అంత గొప్ప వ్యక్తి చరిత్రను సినిమాగా నిర్మించడం గొప్ప విషయం. జితేందర్ రెడ్డి డెడ్ బాడీని పోస్ట్ మార్టం చేస్తే రక్తం కంటే బుల్లెట్లే ఎక్కువ బయటపడ్డాయని ఆనాడు డాక్టర్లు చెప్పారంటే... అర్థం చేసుకోండి. ఆనాడు జితేందర్ రెడ్డి, సామ జగన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, జయానంద్ మాదిరిగా వేలాది మంది కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారు. రవీందర్ రెడ్డి చొరవ, మంచి ఆలోచనవల్ల ఇయాళ జితేందర్ రెడ్డి చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపడం అదృష్టంగా భావిస్తున్నాం. అనేక కార్యకర్తలకు, ప్రజలకు స్పూర్తినిచ్చే సినిమా. ప్రతి ఒక్కరూ జితేందర్ రెడ్డి మాదిరిగా దేశం కోసం, ధర్మం కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారు. జితేందర్ రెడ్డి స్పూర్తితోనే మాలాంటి ఎందరో కార్యకర్తలుగా మారి పోరాటాలు చేస్తున్నారు.మంచి ఆలోచనలున్న ప్రతి ఒక్కరూ, దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న వాళ్లంతా జితేందర్ రెడ్డి సినిమాను చూడాలని కోరుతున్నా. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరికీ, టెక్నీషియన్లకు జాతీయ వాదులందరి తరపున క్రుతజతలు తెలియజేస్తున్నా. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇయాళ మావోయిస్టు భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించడం సిగ్గు చేటు. నక్సలైట్ భావజాలమున్న వారివల్లే ఎంతో మంది జితేందర్ రెడ్డి లాంటోళ్లు చనిపోయారు. మరి రేవంత్ రెడ్డి సర్కార్ ఏ సంకేతాలు పంపుతోంది? నక్సలైట్ల చేతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బలైపోయారు. విద్యా కమిషన్ లో నక్సలైట్ భావజాలమున్న వాళ్లను విద్యా కమిషన్ లో చోటు కల్పించడం ద్వారా వారి త్యాగాలను కూడా వృధా చేశారు. ఇది ఏ మాత్రం మంచి పద్దతి కాదు... జాతీయ వాదులు, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వాళ్లంతా నూతన విద్యా కమిషన్ ను రద్దు చేయాలని కోరుతున్నా. రేవంత్ సర్కార్ కూడా తక్షణమే కమిషన్ ను రద్దు చేసి కొత్త వారికి ఛైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరుతున్నా.

ద అబద్దాలంటేనే కాంగ్రెస్ పార్టీ. మోసాలు, అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి. మహారాష్ట్రకు పోయి అబద్దాలు చెప్పడం కాదా? తెలంగాణలో తిరిగి ఆ విషయాలు చెప్పే దమ్ముందా? కాంగ్రెస్ పార్టీ నిజంగా 6 గ్యారంటీలను అమలు చేసి ఉంటే.. కోట్లు ఖర్చు పెట్టి మహారాష్ట్రలో ఇచ్చిన యాడ్స్ లో ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదు? ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అమలు చేశామని చెప్పిన రేవంత్ రెడ్డి... ఇంకా 20 లక్షల మంది రైతులకు నయాపైసా రుణమాఫీ కాలేదని చెప్పే దమ్ముందా? మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500లు, నిరుద్యోగులుకు రూ.2 లక్షల మాఫీ, విద్యార్థులకు రూ5 లక్షల భరోసా కార్డు, వృద్దులకు నెలనెలా రూ.4 వేల ఫించన్, పేదలందరికీ ఇండ్లు ఇచ్చారా? ఇవేమీ అమలు చేయకుండా మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు చెప్పడం సిగ్గు చేటు... మేం కూడా మహారాష్ట్రలో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ బండారాన్ని బయటపెడతాం. 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల విపరీతమైన వ్యతిరేకత వచ్చింది. అందుకే నివేదికను బయటపెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ వెనుకాడుతోంది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణలో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీకి హర్యానాలో కర్రు కాల్చి వాతపెట్టారు. ఈసారి మహారాష్ట్రలో కూడా అదే జరగబోతోంది.బీజేపీపై యుద్ధం చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు.. దేనికోసం యుద్ధం చేస్తారు? ఈ దేశంలో 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నందుకా? 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినందుకా? ట్రైబల్ వర్సిటీ ఇచ్చినందుకా? ట్రిబుల్ ఆర్ రోడ్డుకు నిధులు ఇస్తున్నందుకా? స్మార్ట్ సిటీ నిధులు ఇస్తున్నందుకా? గ్రామాలకు నిధులు ఇస్తున్నందుకా? జాతీయ రహదారుల కోసం రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేస్తున్నందుకా?కేసీఆర్ సర్కార్ తెలంగాణలోని ఒక్కో కుటుంబంపై లక్ష రూపాయలకు పైగా అప్పు చేసి దోచుకుంటే... కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు మించి అప్పులు చేస్తూ ప్రజలను బిచ్చగాళ్లను చేస్తోంది. తెలంగాణలో ప్రజలు కేసీఆర్ ను ప్రజలెప్పుడో మర్చిపోయారు. అందుకే ఫాంహౌజ్ కే పరిమితమైండు. ఎన్నికలప్పుడే బయటకొచ్చే కేసీఆర్ లాంటి నాయకుడిని తెలంగాణ సమాజం లీడర్ గా భావించదు. వరదలొస్తే బయటకు రాలే. రైతులు అరిగోస పడుతుంటే రాలే. నిరుద్యోగులు రోడ్డున పడితే రాలే.. 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేస్తే రాలే.. కానీ కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీలో దొరికితే మాత్రం డీజీపీకి ఫోన్ చేస్తడు... తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఇక ఎన్నడూ నమ్మరు. కేసీఆర్ పాలనను తలుచుకుంటేనే ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయ్. కాంగ్రెస్ కూడా అంతకుమించి దారుణమైన పాలన చేస్తోంది. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యి మీద పడ్డట్లయింది. ఈసారి అందుకే రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా బీజేపీకి ఓటేసి గెలిపించేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో ఉన్న మాజీ సర్పంచులను, ఆటో డ్రైవర్లను, రైతుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ గురించి అడిగితే ఆ పార్టీ చేసిన మోసాలను చెబుతారు. ముఖ్యంగా మాజీ సర్పంచులారా... మీ గుండెపై చేయి వేసుకుని ఆలోచించండి. ఏ పార్టీకి ఓట్లేస్తే గ్రామాలకు నిధులొస్తాయి? ఏ పార్టీకి ఓట్లేస్తే మీకు న్యాయం జరుగుతుందో ఆలోచించండి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరుతున్నా...

## వైభవంగా గోపాష్టమి పర్వదినం వేడుకలు... -గోశాలల్లో ప్రత్యేక పూజలు

కరీంనగర్ - తెలంగాణ కేసరి ప్రతినిధి



తిమ్మాపూర్ మండలంలోని శ్రీ గిరిజా, శ్రీ లక్ష్మినర్సింహా, శ్రీ విద్యానంద గోశాలతో పాటు దాదాపు పన్నెండు గోశాల్లో శనివారం గోపాష్టమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర గోరక్షా, బజరంగ్దళ్, విశ్వహిందూపరిషత్, రాష్ట్ర గోరక్ష కార్యవర్గ సభ్యులు ఊటుకూరు రాధాకృష్ణ రెడ్డి, గోశాలల ప్రధాన అర్చకులు పురాణ%శీ% మహేశ్వర శర్మ, రామ శంకర వర్మ, తీరునగరి వెంకటద్రిఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక గోపూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గోశాలల కమిటీ, అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చల్ల మోహన్ రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మన్ రావు, నాలాల సందీప్ కుమార్ లతో పాటు పాలక వర్గం, గోరక్షా, బజరంగ్దళ్, విశ్వ హిందూపరిషత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవంజికల్ బాప్టిస్ట్ చర్చ్ లో కృతజ్ఞ తార్పణల పండుగ...

తెలంగాణ కేసరి ప్రతినిధి
హనుమకొండ జిల్లా.

రంగంపేట ఎవంజికల్ బాప్టిస్ట్ చర్చ్ లో కృతజ్ఞ తార్పణల పండుగ రెవరెండ్ బి .రవి ప్రసాద్. స్థానిక సంఘ కాపరి. స్థానిక సంఘ అధ్యక్షులు గన్నారపు కాలేబు. స్థానిక సంఘ కార్యదర్శి ఎర్రోళ్ల జడ్సన్. మరియు స్థానిక సంఘ కార్యవర్గ సభ్యులు. స్త్రీల సమాజము. యవన సమజము.మరియు సండే స్కూల్ ఆధ్వర్యంలో కృతజ్ఞ తార్పణల పండుగ ఘనంగా నిర్వహించ బడినది. ఇట్టి కార్యక్రమానికి ప్రసంగీకులు రెవరెండ్ డాక్టర్ ఎల్ కె మృత్యుంజయ వాక్యసందేశం అందించినారు.







## హుజూరాబాద్‌లో ఉద్రిక్తత.. అస్వస్థతకు గురైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కౌశిక్ రెడ్డి ధర్నా చేపట్టారు. అనుమతి లేకుండా వందలాది ఒక్కసారిగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకోవడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేతో సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయన్ను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.దళిత బంధు రాని వారంతా దరఖాస్తు చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. అయితే రెండో విడత దళిత బంధు ఇవ్వాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే ధర్నా, రాస్తారోకోకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దఎత్తున దరఖాస్తుదారులతో కలిసి హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు ఎమ్మెల్యే చేరుకున్నారు. వారితోపాటు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. అయితే వారిని అడ్డుకునేందుకు హుజూరాబాద్, జమ్మికుంట సీఐలు, ఎస్ఐలు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారిని నిలువరించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితిని అదుపు చేసేందుకు దళిత బంధు లబ్ధిదారులతోపాటు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు వ్యాన్‌లో ఎక్కించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో వారి మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పోలీసులు అతన్ని హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అలాగే ఆందోళనకారులను వ్యానులో ఎక్కించి స్టేషన్‌కు తరలించారు. అయితే మహిళా పోలీసులు లేకపోవడంతో మహిళా ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసేందుకు వెనకడుగు వేశారు. అనంతరం మహిళా కానిస్టేబుళ్లను పిచిలించి రోడ్డుపై భైఠాయించిన వారిని అదుపులోకి తీసుకున్నారు. నిరసన నేపథ్యంలో వరంగల్- కరీంనగర్ జాతీయ రహదారిపై దాదాపు గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి.

# ట్రంప్ గెలుపు సూచిస్తున్నదేమిటి?

మరో శక్తిమంతమైన నాయకుడు ఎన్నికయ్యాడు. ప్రపంచంలో అతి పురాతన ప్రజాస్వామిక వ్యవస్థ అయిన అమెరికాలో దేశాధ్యక్ష పదవీ ఎన్నికలో డోనాల్డ్ ట్రంప్ కచ్చితమైన, చరిత్రాత్మక విజయం సాధించారు.అమెరికాలో ఎన్నికల ప్రక్రియ న్యాయబద్ధతను ఎవరూ ప్రశ్నించరు, ప్రశ్నించలేరు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయిన డోనాల్డ్ ట్రంప్‌కు నియోజక గణం (ఎలెక్టోరల్ కాలేజీ) ఓట్లు 295 లభించగా ఆయన ప్రత్యర్థి, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌కు 226 మాత్రమే దక్కాయి. ప్రజల ఓట్లు సైతం అత్యధికంగా ట్రంప్‌కే లభించాయి. ఆయనకు 72.5 మిలియన్ ఓట్లు లభించగా కమలా హారిస్‌కు 68.15 మిలియన్ ఓట్లు దక్కాయి. 2024 ఎన్నికల విజయాలతో రిపబ్లికన్ పార్టీ ప్రాబల్యం మరింతగా పెరిగింది. అమెరికా కాంగ్రెస్ ఎగువ సభ సెనేట్‌లో ఇప్పుడు తిరుగులేని మెజారిటీని రిపబ్లికన్ పార్టీ సాధించుకున్నది. అలాగే దిగువ సభ ప్రతినిధుల సభ కూడా రిపబ్లికన్‌ల నియంత్రణలోనే కొనసాగే అవకాశమున్నది. ఏ ప్రమాణం ప్రకారం చూసినా డోనాల్డ్ ట్రంప్‌కు, రిపబ్లికన్ పార్టీకి సమగ్ర, ఘనమైన విజయం లభించింది.నవంబర్ 5కు ముందు కొన్ని నెలల నుంచి రోజువారీగా జరిగిన ఓటర్ల సర్వేలు, అధ్యక్ష ఎన్నికల అంతిమ ఫలితాన్ని అంచనా వేయడంలో ఘోరంగా విఫలమయ్యాయి. డోనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య తీవ్ర పోటీ ఉన్నదని, ఇరువురూ సమ ఉజ్జీలుగా ఉన్నారని, ఎవరు గెలుస్తారనేది కచ్చితంగా చెప్పలేమని సర్వేలు పదేపదే పేర్కొన్నాయి. అయితే అది శుద్ధ పొరపాటు అని రుజువయింది. అలాగే 'స్వింగ్' స్టేట్స్‌గా సుప్రసిద్ధమైన ఏడు రాష్ట్రాలలో ఓటర్ల మొగ్గు ఒకే వైపు-ట్రంప్‌కు అనుకూలంగా ఉన్నది. ఆ ఏడు 'స్వింగ్' రాష్ట్రాలలో ట్రంప్, కమలా హారిస్‌కు లభించిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి (రాష్ట్రం పేరు తరువాత ఉన్న అంకెల్లో మొదటిది ట్రంప్‌కు, రెండవది కమలాహారిస్‌కు లభించిన ఓట్లు) : అరిజోనా- 1,303,793, 1,167,898బీ జార్జియా-2,654,306, 2,538,986బీ మిషిగన్-2,799,713, 2,715,684బీ నేవడా-688,179, 647,247బీ నార్త్ కరోలినా-2,876,141, 2,685,451బీ పెన్సిల్వేనియా-3,473,325, 3,339,559బీ విస్కాన్సిన్-1,697,237, 1,668,757. నువ్వా నేనా అన్న రీతిలో సంభవించిన పోటీలో ఓట్ల లభ్యతలోని స్వల్ప వ్యత్యాసాలు బలమైనవి, సార్థకమైనవి.

అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా రూపొందించుకుందాం అన్న నినాదంతో డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ప్రచారం చేశారు. అయితే ప్రచార పర్వంలో ఆయన ప్రసంగాలు స్త్రీలను కించపరిచేవిగాను, జాత్యహంకారాన్ని రెచ్చగొట్టేవిగాను, ప్రజలలో విభేదాలు, చీలికలు సృష్టించేవిగాను, ప్రత్యర్థులను అమితంగా దుర్భాషలాడినవిగా ఉన్నాయని అమెరికా అధ్యక్ష ఎన్నికల ఘటనలు, ప్రచార వైనాల స్వతంత్ర పరిశీలకులు, నిష్పాక్షిక మీడియా ప్రతినిధులు అంగీకరించారు. అయితే అమెరికా ప్రజలలో అత్యధికులు ట్రంప్ ప్రచార తీరుతెన్నులను ఏ మాత్రం పట్టించుకోనేలేదు. వలసలు (ఇమిగ్రేషన్), ద్రవ్యోల్బణం (ఇన్‌ఫ్లేషన్), పెచ్చరిల్లిన నేరాలు (క్రైమ్స్) ఇత్యాది అంశాలకు మాత్రమే ప్రాధాన్యమిచ్చారు. ఆ సమస్యల నుంచి ఎవరు తమను బయటపడవేయగలరని మాత్రమే వారు ప్రధానంగా ఆలోచించారు.ద్రవ్యోల్బణాన్ని మినహాయిస్తే మిగతా రెండు మనం 'బతుకుతెరువు' అంశాలుగా పరిగణించేవి కావు. వాటిని మంచి జీవితాన్ని నిర్మించుకోవడంలో సాఫల్య వైఫల్యాలకు సంబంధించినవిగా అభివర్ణించవచ్చు. అమెరికాకు వలస వస్తున్న వారు 'మనలాంటి వారు కారు' అన్నది రిపబ్లికన్ల అభిప్రాయం. ఈ పరాయివారు శ్వేత జాతీయులైన అమెరికన్ క్రైస్తవ పౌరులను ముంచెత్తుతున్నారని, ఫలితంగా అమెరికా ప్రజలు అనేక ఆర్థిక ఇక్కట్లకు లోనవుతున్నారని అంటూ వలసకారులకు వ్యతిరేకంగా రిపబ్లికన్లు ముమ్మర ప్రచారం చేశారు. దశాబ్దాల క్రితం అమెరికాకు వలస వెళ్లినవారు (ప్రధానంగా లాటినో ఓటర్లు) సైతం కొత్త వలసకారుల నుంచి తమ మనుగడకు తీవ్ర ముప్పు వాటిల్లనున్నదని గట్టిగా భావిస్తున్నారు.

సరే ద్రవ్యోల్బణం ప్రతి దేశంలోనూ ప్రతి ఒక్కరికీ సమస్యలు సృష్టిస్తోంది. అమెరికాలో ద్రవ్యోల్బణాన్ని 2.4 శాతానికి కట్టడి చేశారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ విధాన వడ్డీ రేటును తగ్గించడానికి సిద్ధంగా ఉన్నది (ద్రవ్యోల్బణం తక్కువగా ఉందనేందుకు ఇదొక సూచన). అయినప్పటికీ ద్రవ్యోల్బణంను రిపబ్లికన్ పార్టీ ఒక ప్రచార అస్త్రంగా చేసుకున్నది. అనేక దేశాలలో మాదిరిగానే అమెరికాలోను నేరాలు బాగా పెరిగిపోయాయి. జనాభా పెరుగుదల, పట్టణీకరణ, మాదక ద్రవ్యాలే నేరాల పెరుగుదలకు ప్రధాన కారణాలు. ఏ ప్రజాస్వామ్య దేశంలో అయినా ప్రతిపక్షాలు నేరాల పెరుగుదలను ఒక రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకోవడం కద్దు.వలసలు, ద్రవ్యోల్బణం, నేరాల పెరుగుదలను డోనాల్డ్ ట్రంప్ తన రాజకీయ లబ్ధికి గరిష్ఠంగా ఉపయోగించుకున్నారు. కలహశీల ధోరణిలో అడ్డూ ఆపూ లేని రీతిలో ఈ సమస్యల విషయమై డెమొక్రాట్లను ఆయన తీవ్రంగా విమర్శించారు మొరటు భాషలో దుర్భాషలాడారు. అయినప్పటికీ అమెరికన్ ఓటర్లు ఆయన మొరటుతనం, ముతక విమర్శల పట్ల ఎటువంటి అభ్యంతరం, ఆక్షేపణ తెలుపకపోవడం నన్ను చాలా విస్మయానికి గురిచేసింది.

మొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ ఎందుకు పరాజయం పాలయ్యారో తరచి చూద్దాం. ఎన్నికల ప్రచారంలో ఆమె ప్రాధాన్యతతో ప్రస్తావించిన అంశాలు ఏవీ అత్యధిక ఓటర్ల మనసులు, హృదయాలలో ప్రతిధ్వనించనే లేదు. గర్భస్రావం, మహిళల హక్కులు, రాజ్యాంగ మాన్యత, జాతుల మధ్య సమానత్వం, మత సామరస్యం, కరుణశీలత, దయా స్వభావం మొదలైన వాటిని ఆమె ప్రస్తావించారు. ట్రంప్‌పై కమలా హారిస్ చేసిన పోరాటంలో ఈ విలువలు ఓడిపోయాయి. వాటి పట్ల రిపబ్లికన్ పార్టీ అభ్యర్థికి కనీస గౌరవం కూడా లేదు.

ప్రపంచ వ్యాప్తంగా అసంఖ్యాక ప్రజలను కలవరపెడుతున్న వివిధ అంశాలు అమెరికా ఎన్నికల ప్రచారంలో కనీస ప్రాధాన్యం కూడా పొందలేదు! మధ్య ప్రాచ్యంలో ఇజ్రాయెల్ దురాగతాలకు 44 వేల మంది పాలస్తీనియన్లు హతమవడం (వీరిలో మహిళలు, బాలలే అత్యధికంగా ఉన్నారు, ఐక్యరాజ్యసమితి సిబ్బంది కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారు), ఉక్రెయిన్ భూభాగాలను రష్యా దురాక్రమించిన విషయం పెద్దగా ప్రస్తావనకే రాలేదు. తైవాన్‌ను ఆక్రమించుకునేందుకు చైనా చేస్తున్న ప్రయత్నాలను అమెరికా ప్రజలు పూర్తిగా మరచిపోయినట్లుగా కనిపిస్తోంది అమెరికా భూభాగాలపై దాడి చేసేందుకు వీలైన ఖండాంతర క్షిపణుల ప్రయోగ పరీక్షలను ఉత్తర కొరియా విజయవంతంగా నిర్వహించిన విషయాన్ని ఇరు పార్టీల అభ్యర్థులూ మరచిపోయినట్టున్నారు. పలు దేశాలలో అంతర్యుద్ధాలు, ప్రజాస్వామిక దేశాలుగా పిలవడబడుతున్న దేశాలలో పౌర స్వేచ్ఛల అణచివేతను అభ్యర్థులు గానీ, ఓటర్లు గానీ పట్టించుకోనే లేదు. ఈ అంతర్జాతీయ ఉపద్రవాలను అలా ఉంచితే తాము ఓటు వేస్తున్న (అంతిమంగా గెలిచిన) అభ్యర్థిని ఒక దోషిగా న్యాయస్థానం నిర్ధారించిందని, శిక్ష ఖరారు కావచ్చునే వాస్తవాన్ని కూడా అమెరికన్ ఓటర్లు పూర్తిగా విస్మరించారు.ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు అమెరికా ఓటర్లను ఎలా ప్రభావితం చేశాయి? అమెరికాను ప్రపంచంలోనే అత్యంత సంపన్న దేశంగా రూపొందించిన స్వేచ్ఛా వాణిజ్య విధానాలు, తక్కువ సుంకాలు, గుత్తాధిపత్య వ్యతిరేక చట్టాల ఉపసంహరణ గురించి వారు ఏ మాత్రం పట్టించుకోనే లేదు. డోనాల్డ్ ట్రంప్ విజయానికి అమితంగా ఆనందపడిన కార్పొరేట్ శక్తులు చమురు, ఔషధాల తయారీ, అధునాతన సాంకేతికతలకు సంబంధించిన బహుళ జాతి కంపెనీలే సుమా!అమెరికా ఓటర్లు అంతిమంగా తాము ముందేఏర్పరచుకున్న ఇష్టాయిష్టాల, పాక్షికాభిప్రాయాల ప్రకారమే ఓటు వేశారు. పురుష ఓటర్లు ట్రంప్‌ను ఎక్కువగా ఇష్టపడ్డారు. యువ ఓటర్లు (18-29 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు) ట్రంప్‌నే ఎంచుకున్నారు. కార్మిక శ్రేణులకు చెందిన ఓటర్లూ ట్రంప్‌నే ఇష్టపడ్డారు. పట్టభద్రులు కాని ఓటర్లు ట్రంప్‌కే ప్రాధాన్యమిచ్చారు. లాటినో ఓటర్లు (మెక్సికన్లు, ప్యూరిటోరికన్లు, క్యూబన్లు) ట్రంప్‌నే ఎంచుకున్నారు. ఒక పచ్చి నిజాన్ని నిర్మొగమాటంగా చెప్పి తీరాలి. పైన ప్రస్తావిత ఓటర్లు అందరూ కమలా హారిస్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. కారణమేమిటి? ఆమె జెండర్, కలర్ ప్రధాన కారణం. జెండర్ రీత్యా మహిళ, వర్ణం (కలర్) రీత్యా నల్ల జాతి స్త్రీ కదా కమలా హారిస్.ప్రపంచ ఏకైక అగ్రరాజ్యం అమెరికా. మరి ఆ దేశాధ్యక్ష పదవీ ఎన్నికల ఫలితం ఇతర దేశాలలోని ఎన్నికలను ప్రభావితం చేస్తుందా? చేయగలదు. ఎన్నికల ప్రచారంలో ఆయన ఉపయోగించిన మొరటు భాష, ప్రజలలో విభేదాలు చీలికలు సృష్టించిన వ్యాఖ్యల వైనాన్ని అనుకరించేందుకు ట్రంప్ విజయం ఇతర దేశాలలోని నాయకులను పురిగొల్పవచ్చు.

-ఎడిటర్

# కుటుంబ సర్వే పకడ్బందీ గా నిర్వహించాలి జిల్లా కలెక్టర్



తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేటం నవంబర్ 9

ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సర్వే ఎన్యూమరేటర్ల ను ఆదేశించారు. శనివారం నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యం లో జిల్లా కలెక్టర్ సిద్దిపేట మున్సిపాలిటీ లోని 33 వ వార్డు, కొండపాక మండలం దుద్దెడ గ్రామం ములుగు మండల కేంద్రం లో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించి మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణ లో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటార్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే లో భాగంగా ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని శనివారం నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు కాబట్టి ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్త గా వివరాలను పొందుపరచాలని అన్నారు. దాదాపు 57కు పైగా అంశాల లు వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎమ్యూనరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకు కు ఒక ప్రత్యేక ఎన్యుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయి లో తిరుగుతూ సర్వేలో ఏమైనా ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుద్ది కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కొండపాక తాసిల్దార్ దిలీప్ కుమార్, గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళ, ములుగు తహసిల్దార్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## ములుగు మండల కేంద్రం లో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట నవంబర్ 9

ములుగు మండల కేంద్రం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## మా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం



తెలంగాణ కేసరి దమ్మపేట నవంబర్ 9

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట లో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్, 2008 ఏర్పడింది. ఏర్పడిన నాటినుండి ఈ నాటి వరకు మా కార్మికులను పట్టించుకున్న ప్రభుత్వం లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి. పాత పాలకులు పోయి కొత్త పాలకులు వస్తున్నారు. మా కార్మికుల జీవితాలు దుర్భరం గానే వున్నాయి. తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్లో 120 మంది కార్మికులు వున్నారు.మాకు పని చేసుకోవటానికి సొంత స్థలములు లేక,ఫ్లాట్ ఫామ్ మీద మా జీవనాన్ని కొనసాగిస్తున్నాము. మాకంటూ ఒక స్థలము కేటాయించి, ఆటో నగర్ ఏర్పాటు చేయిలని, ఇక నైనా మాసమస్యలుప్రభుత్వంపట్టించుకోవాలని,అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, జారే. ఆదినారాయణకు వినతి పత్రం అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోటార్ వర్కర్స్ పాల్గొన్నారు.

## లక్ష కార్తీక మహా దీపోత్సవం

తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిది నవంబర్ :9

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో పారిజాతం రాజేశ్వరరావు సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మహా దీపోత్సవం కార్యక్రమం నిర్వహించ నున్నారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికసంఖ్య లో పాల్గొని వజయవంతం చేయాలనీ ట్రష్టు బాద్యులు తెలిపారు.స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో ఆదివారం సాయంత్రం 6గంటల ఒక నిమిషం నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని భక్తుల చేత మహాగణపతి పూజ ఏకాదశి మహారుద్రాభిషేకం,శ్రీ లక్ష్మీనారాయణ వ్రతం లక్ష కార్తీక దీపామహోత్సవం చేయాలని సం కల్పించినట్లు తెలిపారు.భక్తులు పూజకై ఏ పూజ ద్రవ్యములు తెచ్చుకోవాల్సిన అవసరం లేదని నిర్వాహకులే అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ట్రష్టు భాద్యులు మాలే సునీతా యోగేశ్వరరావులు తెలిపారు.భక్తులు సకాలం లో హాజరై లక్ష మహదీపోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## 33 వ వార్డు లో సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట నవంబర్ 9

సిద్దిపేట పట్టణం లోని 33 వ వార్డు లో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## దుద్దెడ గ్రామంలో కుటుంబ సర్వే కార్యక్రమం పరిశీలించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట నవంబర్ 9

కొండపాక మండలం దుద్దెడ గ్రామం లోని 5 వ వార్డు లో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి. ఈ కార్యక్రమం లో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమర్క కి జిల్లా రైతాంగం పక్షాన కృతజ్ఞతలు

### మానాల మోహన్ రెడ్డి అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీ

తెలంగాణ కేసరి నిజామాబాద్,(ప్రతినిధి) నవంబర్ 09:



నిజామాబాద్ జిల్లా రైతాంగం యొక్క లోవొల్టేజ్ విద్యుత్ ఇబ్బందులను గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క నిజామాబాద్ జిల్లాకు బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలలో నూతనంగా ఆరు సబ్ స్టేషన్ ల నిర్మాణానికి జిఓ విడుదల చేయడం జరిగింది.అదేవిధంగా నిజామాబాద్ లో రైతు బజార్ వద్ద ఇండోర్ సబ్ స్టేషన్ కు అనుమతి ఇవ్వడం జరిగింది.సిరికొండ మండలం తాటిపల్లి,దర్పల్లి మండలం ధనం బండ తాండ,భీంగల్ మండలం రహాత్ నగర్,మోపాల్ మండలం న్యాలకల్,కోటగిరి మండలం ఎత్తోం డ గ్రామాలకు సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,జిల్లా కాంగ్రెస్ నాయకులకు మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ,రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి ,వరంగల్ సీఎండీ వరుణ్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి వెంటనే సబ్ స్టేషన్ల నిర్మానికి అనువైన స్థలాన్ని పరిశీలించి నిర్మాణ పనులు మొదలు చేయాలని కలెక్టర్ కి సూచించడం జరిగింది.

తెలంగాణ కేసరి

ఆదివారం 10 నవంబర్ 2024

# ఎన్యూమరేటర్లు వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

**తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట నవంబర్ 9**

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి సీఎస్ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లుహౌస్ లిస్టింగ్ పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సర్వే ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా లతో కలిసి జిల్లా కలెక్టర్లుతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావం తో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయి లోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయి లలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.



అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారుల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి శనివారం నుండే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభించి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఒక కుటుంబం కూడా తప్పిపోకుండా అన్ని కుటుంబాలను సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ సర్వేలో పాల్గొని అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో ఎలాంటి సమస్య రాకుండా సాఫీగా సర్వేను నిర్వహించాలని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే ను చేపట్టినందున



సర్వేలో పాలు పంచుకునే జిల్లా స్థాయి నుండి ఎన్యూమరేటర్ స్తాయి వరకు అధికారులకు ఎలాంటి సెలవులను ఇవ్వడం కుదరదని ఇప్పటికే సెలవులు తీసుకున్న వారి సెలవులు రద్దయితాయని అన్నారు. సర్వే పై ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్న ప్రభుత్వ పథకాలను మరింత మెరుగుపరిచి మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ సర్వే చేస్తున్నామని వివరించి ప్రజల సమాచారాన్ని సేకరించాలని అన్నారు. సర్వే గురించి ముందస్తుగా స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి ప్రజా ప్రతినిధుల కుటుంబాల వివరాలు అన్ని సర్వేలో పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అన్నారు. జిల్లా నోడల్ అధికారి, ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు ఎంపీఓలు సర్వే కార్యక్రమం ను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, ఎలాంటి తప్పులకు తావు లేకుండా సాఫీగా నిర్వహించేలా చూడాలని అన్నారు. సర్వే నిర్వహించిన ఫారం లను గ్రామీణ ప్రాంతాల్లో తహసిల్దార్ వద్ద పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో స్టోర్ చేయాలని సర్వే పూర్తిచేసిన ఫారం లను సోమవారం నుండి డాటా ఎంట్రీ చేసేందుకు డాటా ఏంటి ఆపరేటర్లను కంప్యూటర్లను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిపిఓ దశరథ్, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులపై ప్రభుత్వానికి
# ఇంత వివక్ష ఎందుకు?

**మత్స్యకారుల కోసం ముందుండి పోరాడుతా**
**కెసిఆర్ కి రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది**
**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**






**హుజురాబాద్/కమలాపూర్ తెలంగాణ కేసరి నవంబర్ 09**

గత ప్రభుత్వంతో పోల్చుకుంటే సగం కూడా చేపల పంపిణీ చేయలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులకు పంపిణీ చేయాల్సిన చేపల విషయంలో పూర్తిగా వివక్ష చూపిస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే వాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. శనివారం హుజరాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలం లో చేపల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లో 283 చెరువులు ఉన్నాయని అన్నారు. గతంలో కమలాపూర్ లో 16 లక్షల చాపలు వేస్తే ఈసారి కేవలం ఎనిమిది లక్షల చాపలు మాత్రమే వేశారని అన్నారు. గత సంవత్సరంలో జూలై సెప్టెంబర్ లో మూడు లక్షల 30 వేల చాపలు వేస్తే ఈసారి కేవలం 1,65 వేల చాపలు మాత్రమే వేశారని అన్నారు. కెసిఆర్ హయాంలో 84 కోట్లు ఖర్చుపెట్టి 85 కోట్ల చేప పిల్లలు పంపిణీ చేశామని అదేవిధంగా 26 కోట్లు ఖర్చు చేసి పదికోట్ల రొయ్య పిల్లలు కూడా వేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కేవలం 3900 చెరువులు మాత్రమే ఉంటే మిషన్ కాకతీయ పేరుతో 26వేల చెరువులను పునరుద్ధరించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. అలాగే 300 చెరువులలో పదికోట్ల రొయ్య పిల్లలు దేశమని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 16కోట్ల వ్యయంతో 17 కోట్ల చేపల పంపిణీ మాత్రమే చేశారని అన్నారు. కెసిఆర్ 110 కోట్లు ముదిరాజుల కోసం ఖర్చు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 16 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, కెసిఆర్ కి రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముదిరాజుల కోసం ఏడేళ్లలో 550 కోట్లు ఖర్చు చేసి 524 కోట్ల చాప పిల్లలను వేసి వారిని ఆదుకున్నారన్నారు. జూన్ లో పంపిణీ చేయాల్సిన చేపలను ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడంతో మత్స్యకారుల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అలసత్వాన్ని ఎక్కడ మత్స్యకారులు నిలదీస్తారని తమపై నిందలు వేయడం మొదలుపెట్టారని అన్నారు. 60ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ మత్స్యరంగం దారుణ వివక్షకు గురైతే, కేసీఆర్ గారు పదేళ్ల పాలనలో మత్సరంగాన్ని అభివృద్ధికి దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. తెలంగాణ మత్స్య సంపద విలువ 2014-15లో 2,60,010 టన్నులు కాగా, 2023-24లో 4,39,513 టన్నులు పెరిగిందని, మత్స్యకారుల ఆదాయం నాడు రూ. 2,431 కోట్లు కాగా, 2023-24 నాటికి రూ. 6,514 కోట్లు పెంచిన ఘనత కూడా కేసీఆర్. దే నని అన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం 26,357 నీటి వనరుల్లో రూ.84.13 కోట్లతో 85.60 కోట్ల చేప పిల్లలను.. 300 నీటి వనరుల్లో రూ.25.99 కోట్లతో 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేసిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతియేటా మే నెలలో టెండర్ల ప్రక్రియ ప్రారంభించి జూలై లేదా ఆగస్టులో పంపిణీని ప్రారంభించేదని, ఇప్పుడు ఎందుకు ఆలస్యం జరుగుతుందో చెప్పాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే దాడులకు పాల్పడతామంటూ బెదిరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు తెలంగాణ ప్రజల కోసమే పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు

# నవంబర్ 15 నుండి బుగ్గజాతర ఉత్సవాలు

**ఎమ్మెల్యేను ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా**

నవంబర్ 15 నుండి ప్రారంభం కానున్న ఆరుట్ల శ్రీశ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి జాతర ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల పిఏసిఎస్ చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి మాజీ సర్పంచ్ సుంకరి పాండరినాథ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ ఎండి వాజీద్ కావలి బుగ్గరాములు గుడ్డిమల్ల చంద్రయ్య మారగోని మాసయ్య గౌడ్ సాతిరి ఎల్లేష్ మార సురేష్ బుట్టి కృష్ణ ఎన్నిదుల సురేష్ పంబాల బుగ్గరాములు మార లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు తలారి కృష్ణ బత్తుల రవీందర్ పాండాల శ్రీనివాస్ ఆమంచ జగన్ ఎం డి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**తెలంగాణ కేసరి కోరుట్ల నవంబర్ 09**



కథలపూర్ మండలంలోని దుంపేట గ్రామంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి తో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను దుంపేట గ్రామానికి చెందిన కొత్తూరి లత 45 వేల రూపాయలు, పులి నగేష్ 10వేల ఐదు వందల రూపాయల చెక్కులను అందించడం జరిగిందన్నారు. అనంతరం వారి కుటుంబసభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, శ్రీరాముల రవి, ఆకుల పెద్ద గంగిరెడ్డి, నక్క రాజేశం, తీగల రాజారెడ్డి, శృంగరపు రమేష్, నక్కరాజేశం తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే ను పరిశీలించిన ఎంపీడీఓ

**తెలంగాణ కేసరి కోరుట్ల నవంబర్ 09**




కోరుట్ల మండలంలోని ఐలా పూర్, వెంకటాపూర్ మోహన్ రావు పేట గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎంపీడీఓ రామకృష్ణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులు అవసరమైన ఆధార పత్రాలు ధరణి పాసుబుక్ లు, ఇతర పత్రాలు అందుబాటులో ఉంచుకొని సర్వే సిబ్బందికి సహకరించాలని తెలిపారు. అలాగే మొత్తం మండలంలో 75 ఎన్యూమరేటర్లు, వీరిపైన ఎనిమిది మంది సూపర్వైజర్లు సర్వేను పరిశీలిస్తారన్నారు. సర్వేలు తప్పులు లేకుండా డాటా ఎంట్రీ చేయాలని ఎనీమారేటర్లకు సూచించారు.

# కొమిరెడ్డి జ్యోతక్క మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం

**తెలంగాణ కేసరి కోరుట్ల నవంబర్ 09**



మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క అకాల మృతి పట్ల కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధికి చికిత్స పొందుతూ జ్యోతక్క మరణించగా విషయం తెలుసుకున్న జువ్వాడి సోదరులు ఆమె కుమారులు కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లతో చరవాణిలో తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కొమిరెడ్డి జ్యోతక్క 1998లో పూర్వ మెట్ పల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలుగా ఉప ఎన్నికలలో గెలుపొందారని ఆ ఎన్నిక సందర్భంగా అప్పటి పిసిసి అధ్యక్షుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గంలోని కథలాపూర్ మండల ఎన్నికల ఇంచార్జ్ గా దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావుకు బాధ్యతలు అప్పగించారని ఆ విధంగా అప్పటినుండి జ్యోతక్క తో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయని జువ్వాడి సోదరులు పేర్కొన్నారు. కొమిరెడ్డి జ్యోతక్క గొప్ప ప్రజా సేవకురాలని అన్నారు.

## చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ (హెచ్-64) యూనియన్

**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 09**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్, బిటిపిఎస్, వైటిపిఎస్, ఈసీసీఎస్ లిమిటెడ్ %=వస్త్ర% 189/టీఈఈ పాలకవర్గం లో ఉన్నటువంటి ఇద్దరు డైరెక్టర్ల గురించి మరియు వైటిపిఎస్ కు కొత్త క్రీడిట్ సొసైటీకి అనుమతి గురించి శుక్రవారం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయూసీ హెచ్ -64 యూనియన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కేటీపీఎస్ స్టేషన్స్ నందు నిర్వహిస్తున్న కే టి పి ఎస్, బి టీ పి ఎస్, వై టి పి ఎస్, ఈసీసీఎస్ లిమిటెడ్ రిజిస్టర్ నెంబర్ -189 / టి ఈ ఈ పాలకవర్గంలో ఏడుగురు డైరెక్టర్లలో ఇద్దరు డైరెక్టర్లు గతంలో రీ డెవలప్మెంట్ పేరుతో కేటీపీఎస్ ఓ అండ్ ఎం మూసివేసిన సమయంలో పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శి లు ఇద్దరు వైటిపిఎస్ బదిలీపై వెళ్ళినారు వారికి వైటిపిఎస్ నుండి కేటీపీఎస్ కు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గా ఉన్నందున పాలకవర్గం యొక్క గడువు ఉన్నంతకాలం వారికి కేటీపీఎస్ లో ఉండుటకు యాజమాన్యం అనుమతిని ఇచ్చారు కానీ ఇప్పుడు ఆర్ సి నంబర్ -515 / 24 సి తేది 5 -11- 2024 ప్రకారం పాలకమండలి పదవీకాలం ముగిసింది అని డి సి ఓ భద్రాద్రి కొత్తగూడెం ఒక స్పెషల్ ఆఫీసర్ ని నియమించడం జరిగింది. అయినా ఇంకా అధ్యక్ష కార్యదర్శులు కొనసాగిన దానం నరసింహారావు ఫోర్ మెన్ గ్రేడ్ 1 వల్లమాళ్ళ ప్రకాష్ ఫోర్ మెన్ గ్రేడ్ 1లను ఇంకా ఎందుకు కేటీపీఎస్ నందు కొనసాగించ్నుచున్నారు వారికి పదవీకాలం వరకు మాత్రమే ఉండుటకు పర్మిషన్ గనుక డిసిఓ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం వారిని తిరిగి వైటిపిఎస్ కు పంపాలని కోరారు గతంలో కే టి పి పి వారు ఏర్పాటు చేసుకున్నట్లే కొత్త సొసైటీ ఏర్పాటు చేసుకునే విధంగా సూచనలతో సొసైటీ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో అది అన్నిటికంటే పెద్ద సొసైటీగా ఆవిర్భవిస్తుంది అని కోరుకుంటున్నట్లు తెలిపారు పైన విన్నవించుకున్న సమస్యను పరిష్కరించగలరని కార్మికుల తరఫున ఏఐటియుసి హెచ్ -64 యూనియన్ కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ ప్రతులను రాష్ట్ర కార్యదర్శి1). డైరెక్టర్ / హెచ్ ఆర్/హైదరాబాద్. 2). డైరెక్టర్ /థర్మల్ /హైదరాబాద్ .3)డైరెక్టర్/ప్రాజెక్ట్ /హైదరాబాద్ .4)చీఫ్ ఇంజనీర్ / వై టి పి ఎస్(5ఐ800%వీఔ%)/దామారచెర్ల కు పంపుతున్నట్లు తెలియజేశారు

## పాలకమండలి లేక పదేళ్లు..

**భద్రాచల రామాలయ పాలకమండలి ఏర్పాటు చేయాలి..**
**గిరిజనున్ని పాలకమండలి చైర్మన్ గా నియమించాలి.**
**స్థానిక గిరిజన, గిరిజనేతర భక్తులకు పాలకమండలిలో చోటు కల్పించాలి.**
**రామాలయ భూములు కాపాడాలంటే స్థానికులకే సాధ్యం.**
**పాలకమండలి ఏర్పాటుతో ఆలయ అభివృద్ధి సాధ్యం.**
**టిజెఎస్ పార్టీ భద్రాచల కోఆర్డినేటర్. పూనెం ప్రదీప్ కుమార్**



**తెలంగాణ కేసరి భద్రాచలం నవంబర్ 09**

భద్రాచలం పట్టణంలో నెలకొన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు తక్షణమే పాలకమండలిని ఏర్పాటు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా పాలకమండలి లేకపోవడం వలన ఆలయ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగకుండా పోయాయని ఆయన అన్నారు. రామాలయ పాలకమండలిలో భద్రాచలం ప్రాంత వాసులకు 50 శాతం గిరిజన, గిరిజనేతర రామ భక్తులకు స్థానం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారు నెలకొన్న కారణంగా ఆలయ పాలకమండలి చైర్మన్ గా గిరిజన వ్యక్తిని నియమించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం ఇక్కడ వ్యక్తులైతే విశేషంగా కృషి చేస్తారని, ఈ ఆలయ పాలకమండలిలో గిరిజన, గిరిజనేతర ప్రజలకు సముచితమైన స్థానం కల్పించాలని ఆయన కోరారు. ఆంధ్రాలో కలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూములు తిరిగి తెలంగాణలో కలిపేందుకు పోరాటం చేయాలంటే స్థానికంగా ఉన్న గిరిజన, గిరిజనేతర ప్రజలతోనే సాధ్యపడుతుందని, ఆ విధంగా జరిగేందుకు స్థానిక రామభక్తులకు పాలకమండలిలో సముచిత స్థానం కల్పించడం వలన ఆలయ భూములకు తిరిగి తెలంగాణలో కలిపేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా ఈ సంవత్సరమే పాలక మండలిని ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు, చేయూత అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వనమా నగర్, హమాలి కాలనీలలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 09**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ సూచనలతో శనివారం పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వనమా నగర్,హమాలి కాలనీలలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అక్కడ ఉన్న ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేసుకోవడం జరిగింది. మొత్తం 250 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 54 ద్విచక్ర వాహనాలు, 02 ఆటోలను స్వాధీనం చేసుకోవడమైనది. అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో పోలీస్ జాగిలం చేత సోదాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఏరియాలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు. తమ తమ ఏరియాల్లో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఎస్సైలు సుమన్,జీవన్ కుమార్,పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, ములకలపల్లి ఎస్సై రాజశేఖర్ స్పెషల్ పార్టీ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ రైతుల ఖాతాల్లో.. మంత్రి**
**కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 09**

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో మనందరికీ తెలుసని అన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫి చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. మంత్రి ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**
**కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి.. ఉపముఖ్యమంత్రి**
**కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి.. ఉపముఖ్యమంత్రి**
**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయం నుండి సమీక్షించిన ఉపముఖ్యమంత్రి**





**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 09**

హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమగ్ర కుటుంబ సర్వే నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపముఖ్యమంత్రి, సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, అధికారులను, ఎన్యూమరేటర్లను అభినందించారు. కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ ప్రక్రియకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. సర్వే ప్రక్రియపై యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు.ఇంటింటి సమగ్ర సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని ఆయన అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, వెంటనే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ, సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లోని మొత్తం అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ బాధ్యులు సూపర్ చెక్ చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఏ. శ్రీనివాస్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం డివిజనల్ పంచాయితీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**సర్వే పట్ల ప్రజల అపోహలు తొలగిస్తూ అవగాహన కల్పించాలి**
**సర్వేలో గుర్తించిన కుటుంబ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరచాలి**
**ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో జరుగుతున్న ఇంటింటి సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 09**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో ఎన్యూమరెటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావని ప్రజలకు తెలియజేయాలని, సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ప్రజలు ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలని ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పై అధికారులకు ఎన్యుమరేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రామంతపూర్ బాగాయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజ్ లైన్ వేయడానికి నిధులు మంజూరు చేయిస్తా

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**తెలంగాణ కేసరి ఉప్పల్ నవంబర్ 9**

బాలకృష్ణ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కొరకై నిధులు మంజూరు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని శనివారం బాలకృష్ణ నగర్ సంక్షేమ సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి నిధులు మంజూరు చేయిస్తానని రామంతపూర్ లోని బాలకృష్ణ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని కాలనీ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులను కలిసి సమస్య వివరించి తగు చర్యలు చేపట్టాలని నిధులు మంజూరు చేయాలని కోరుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొలిచెల్మ స్వామి,వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,ఇలిటం నరసింహారెడ్డి ఉపాధ్యక్షులు నీరడీ రమేష్,
ఏ.విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లేర్ల గ్రామ పాఠశాల లో సంస్కార వికాస సాధనా యోగా విజ్ఞాన శిబిరం



**తెలంగాణ కేసరి ఆత్మకూరు యం నవంబర్ 9 యాదాద్రి**

జెడ్ పి హెచ్ ఎస్ పల్లెర్ల పాఠశాలలో సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థుల సమగ్ర వికాసానికి సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమము ఆచార్య రమేష్ ,మోటివేషనల్ స్పీకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. నేటి బాలలు రేపటి ఉత్తమ పౌరులుగా తయారు కావాలంటే బడిలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు, యోగ విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు,సంస్కార సాధన జరగాలి. విద్యార్థులలో సంస్కార సాధన కోసం విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్త పదివేల రూపాయలు, సోలిపురం నర్సింహారెడ్డి బిజెపి నాయకులు ఐదు వేల రూపాయలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె శ్రీనివాసరావు ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చాడ లక్ష్మి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమము లో ఉపాధ్యాయులు జి.వెంకట నరసయ్య, పి.శంకర్, ఎస్.విజయ్ కుమార్ రెడ్డి, షమీం బేగం, త్యాగరాజా చారి, పి. శేఖర్, సమీనా బేగం, నాగమల్లు, రవీందర్, విజయ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, నవంబర్ 9:**

ఆర్మూర్ పట్టణంలోని అంగడి బజార్ వద్ద గల బాలాజీ ఫంక్షన్ హాల్ లో క్షత్రియ సమాజ్ కార్యదర్శి బారడ్ గంగా మోహన్, రమాదేవి దంపతులతో పాటు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. గురు స్వామి నగేష్ శర్మ సమక్షంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. వందలాదిమంది అయ్యప్ప మాలదార స్వాములు ఇందులో పాల్గొని అయ్యప్ప భక్తి పాటలను ఆలపించారు. స్వామి వారిని పంచామృతాలతో బారడ్ గంగా మోహన్ అభిషేకం చేశారు. అయ్యప్ప స్వాములు నృత్యాలు చేస్తూ స్వామివారిని పూజించారు. గురు స్వామి నగేష్ శర్మ హారతి నిచ్చే భక్తి పాటలను పాడారు. సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, నాన్ స్వాములకు భిక్షా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పండిత్ వినీత పవన్, కౌన్సిలర్ సంగీత ఖాందేశ్, అల్జాపూర్ రేవతి, సుంకరి రంగన్న, ఆకుల శ్రీనివాస్, సర్వ సమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, క్షత్రియ సమాజ్ మాజీ అధ్యక్షుడు పండిత్ మురళీధర్, క్షత్రియ యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పుతే సంతోష్, దుమాని నీరజ్, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కేసరి



## తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ...

**ప్రపంచంలో10 కోట్ల సభ్యులు కలిగిన ఏకైక పార్టీ బిజెపి సభ్యత్వ నమోదు, యాక్టివ్ మెంబర్షిప్, సంస్థాగత ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలి**

**మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు**





**కరీంనగర్ తెలంగాణ కేసరి నవంబర్ 09**

ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా , దాదాపు 10 కోట్ల 50 లక్షల సభ్యులు కలిగిన ఏకైక పార్టీగా నేడు అవతరించిందని మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని ఎల్ఐసి భవన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిజెపి సుపరిపాలనను ప్రజలంతా అర్థం చేసుకొని , పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 30 లక్షల పైచిలుకు సభ్యత్వ నమోదు జరిగిందని, ఇందులో కరీంనగర్ జిల్లా టాప్ ప్లేస్ లో ఉందన్నారు. నాయకులు కార్యకర్తల , పోలింగ్ బూత్ స్థాయి బాధ్యుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. మళ్లీ 2030 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉండదని, అందుకే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలన్నారు. అలాగే యాక్టివ్ మెంబర్షిప్, సంస్థగత ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. పార్టీ మెంబర్షిప్ కోసం కృషి చేసిన వారికే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ డి.శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తులవెంకన్న, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, జానపట్ల స్వామి జిల్లా, మండల బాధ్యులు , సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు , నాయకులు పాల్గొన్నారు

## సిపిఎం(ఐ) జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16, 17న విజయవంతం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్**



**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం నవంబర్ 9:**

సిపిఎం జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16 ,17 తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశాలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్ ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో శనివారం ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15న వేలాదిమందితో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలలో జిల్లా వ్యాప్త ఉద్యమాలకు కార్యచరణ రూపొందుతుందని అన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ఈ మహాసభలకు ప్రాధాన్యత ఉన్నది రాజకీయాలలోకి దేవుడిని లాగడం, అవకాశవాదం, ఆశ్రిత పక్షపాతం అవినీతి పెరుగుతున్న సందర్భాలలో ప్రజల్లో చైతన్యవంతం చేయడం కోసం పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం కోసం మహ సభలు జరుగుతున్నవి. ఈ మహసభలు విజయవంతం కోసం ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు, అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి ప్రధాన కార్యదర్శి ఎండీ. జాంగిర్ కోశాధికారి బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, ప్రచార కార్యదర్శులుగా గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్ ఎన్నికయ్యారు 200 మందితో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. ఆహ్వాన సంఘ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా మడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,మంగా నర్సింహులు మాటూరి బాలరాజు గౌడ్,కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, సిరుపంగి స్వామి,దొడ యాదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో నేడు అధికారికంగా ప్రారంభమైన కుల గణన సర్వే

**తెలంగాణ కేసరి : ఖమ్మం వైరా నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 9**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక ఉపాధి కుల గణన సర్వేలో భాగంగా వైరా లో నేడు అధికారికంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించడం జరిగిందని కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు మండల రెవెన్యూ అధికారి కె.వి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ మీరాబి తదితరులు సర్వే నిర్వహిస్తున్న 13వ వార్డు నందలి 14వ బ్లాక్ ఎన్యుమరేటర్ పెనుగొండ ఉపేంద్రరావు చేస్తున్న విధానాన్ని పరిశీలించి సర్వే వేగవంతం కావడానికి తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటుగా సంతృప్తిని వ్యక్తపరిచినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, వైష్ణవి తిరుపతమ్మ ప్రజలు పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొన్నారు.



# మావోయిస్ట్ సానుభూతిపరులు అరెస్టు




**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 09**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తాళ్లపేరు ప్రాజెక్టు దగ్గరలో ఉన్న టేకు ప్లాంటేషన్ అటవీ ప్రాంతంలో ఆరుగురు మావోయిస్టు సానుభూతిపరులను అరెస్టు చేసినట్లు మణుగూరు డిఎస్పీ, భద్రాచలం ఇంచార్జ్ డిఎస్పీ వి. రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల పోలీసులు స్పెషల్ పార్టీ సిఆర్ పిఎఫ్ 141 "సి" సిబ్బందితో తాలిపేరు ప్రాజెక్ట్, దగ్గరలో ఉన్న టేకు ప్లాంటేషన్ అటవీ ప్రాంతం ఏరియాలో డామినేషన్ చేస్తుండగా ఆరుగురు వ్యక్తులు తారసపడినట్లు ఆయన తెలియజేశారు. ఆరుగురు వ్యక్తులను తనిఖీ నిర్వహించగా ఒక వ్యక్తి వద్ద ఉన్న ప్లాస్టిక్ సంచి ని తనిఖీ చేయగా అందులో ఎలక్ట్రికల్ వైరు కలిగి ఉన్న ప్రెషర్ కుక్కర్ ఉన్నదని గుర్తించినట్లు తెలియజేశారు అతని విచారించగా నిషేధిత మావోయిస్టు పార్టీకి సానుభూతిపరులుగా పనిచేస్తున్నట్లు తెలియజేశారన్నారు. పట్టుబడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.

మడకం దేవ అలియాస్ రింకు తండ్రి దూల వయసు 25 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం, సోడి ఉంగ, తండ్రి ఇడుమ, వయసు 25 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, సోడి కొస, తండ్రి మూక, వయసు 21 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, మడకం ఇడుమ అలియాస్ గాండ, తండ్రి గంగ, వయసు21 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, కలుమ అడుమ తండ్రి దేవా వయసు 25 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం, కొవ్వాసి భీమయ్య తండ్రి దేవయ్య 35 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, ఆరుగురు వ్యక్తులు చర్ల మండలం చెన్నాపురం గ్రామానికి చెందినవారిగా ఆయన వెల్లడించారు.

పట్టుబడిన వారి వద్ద నుండి ప్రెషర్ కుక్కర్ బాంబును స్వాదీనం చేసుకోవడమైనదని, పేలుడు పదార్థాలను ఉపయోగించి కూంబింగ్ నిర్వహించే భద్రతా బలగాలను హతమార్చాలని, సమాజంలో శాంతి భద్రతల సమస్యలను సృష్టించాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్ట్ పార్టీ నాయకుల ఆదేశాల మేరకు వీరు పని చేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ క్రమంలో గోరుకొండ వద్ద పోలీసు వారిని చంపాలనే ఉద్దేశంతో అమర్చిన అక్టోబర్ 17న ప్రెజర్ కుక్కర్ బాంబ్ ను పేల్చినట్లు తెలిపారు. అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు స్వచ్ఛందంగా తమంతట తాముగా పోలీసు వారికి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ నుండి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన వారికి గౌరవ ప్రదమైన తగిన పునరావాసం తెలంగాణ ప్రభుత్వం కల్పించడానికి సిద్ధంగా ఉందని, మావోయిస్టు పార్టీ కాలం చెల్లిన సిద్ధాంతాలతో విప్లవం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, మాయ చేస్తూ అమాయకుల వద్ద నుండి చందాల రూపంలో దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకుండా నిరాకరించిన వారిని పోలీసు ఇన్ఫార్మర్ల నెపంతో, ప్రజా ద్రోహులుగా ముద్ర వేసి హత మారుస్తున్నారన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ సహకరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ అమాయకపు ఆదివాసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ భద్రాచలం ఇంచార్జ్ డిఎస్పీ వి. రవీందర్ రెడ్డి, చర్ల సిఐ ఎ. రాజు వర్మ, ఎస్ఐ ఆర్. నర్సిరెడ్డి, సిఆర్ పిఎఫ్ 141 బెటాలియన్ , సిఆర్ పిఎఫ్ 81 బెటాలియన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి హై స్కూల్ విద్యార్థులు సోలార్ ప్లాంట్ వైజ్ఞానిక సందర్శన





**తెలంగాణ కేసరి కొత్తగూడెం నవంబర్ 09**

సింగరేణి పాఠశాలల సందర్శనలో భాగంగా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ సింగరేణి కాలరీస్ హై స్కూల్, భూపాలపల్లి పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో పాఠశాలను సందర్శించి పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సిబ్బంది అంతా కృషి చేయాలని కోరారు. భోదనా సిబ్బంది తమ సబ్జెక్టు లలో పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని వీలైనంత వరకు నిత్య జీవితంలో విధానాల ద్వారా వివరిస్తే సులభంగా అర్థమవుతుందని వివరించారు. 9, 10 వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలో విద్యుత్ శక్తి ఉత్పాదనకు సంబంధించి ప్రత్యక్షంగా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుట కై భూపాలపల్లి లోని 10 మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ కు విజ్ఞాన యాత్రకు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా వివిధ రకాల కాలుష్యాలవల్ల భూతాపం పెరిగి వాతావరణ అసమతుల్యం ఏర్పడుతున్న తరుణం లో సాంప్రదాయేతర విద్యుత్ వనరుల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ సౌర శక్తి అనేది మనకు లభ్యం అయ్యే సాంప్రదాయేతర విద్యుత్ వనరులలో అత్యధిక వనరని విద్యార్థులకు తెలియజేశారు. సోలార్ ప్లాంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ప్రవీణ్ సోలార్ పలకల గురించి వాటి తయారీకి కావాల్సిన ఖనిజాల గురించి సోలార్ పవర్ ప్లాంట్ లో విద్యుత్ శక్తి ఏ విధంగా ఉత్పత్తి అవుతుందో ఉత్పత్తి అయిన విద్యుత్ గ్రిడ్స్ ద్వారా ఏ విధంగా పంపిణీ చేస్తారో వివరణాత్మకంగా, సాంకేతికంగా వివరించారు. ఈ అధ్యయన యాత్ర మీద విద్యార్థులు తమ సమీక్ష వ్యాసాన్ని రాసి ఇచ్చినట్లయితే రెండు ఉత్తమ వ్యాసాలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. ఒక బహుమతి తమ తరపున కూడా ఇస్తామని సింగరేణి భూపాలపల్లి సోలార్ ప్లాంట్ నిర్వాహకులు అదానీ సంస్థ వారు తెలియజేశారు. సింగరేణి పాఠశాల విద్యార్థులకు ప్రత్యక్షంగా విజ్ఞానం పెంపొందించుకొనుటకు పరిసర ప్రాంతాలలో అనేక సదుపాయాలు ఉన్నాయని ఉదాహరణకు థర్మల్ పవర్ ప్లాంట్, సోలార్ పవర్ ప్లాంట్, భూగర్భ గనులు, ఉపరితల బొగ్గు గనులు, బొగ్గు అన్వేషణ, బొగ్గు నాణ్యత నిర్ణయించే కోల్డ్ టెస్టింగ్ ల్యాబ్స్, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్స్, వర్క్షాప్స్, నర్సరీ, బొటానికల్ గార్డెన్స్, ఎకో ఫారెస్ట్ ఇలా అనేక సదుపాయాల నుండి ప్రత్యక్షంగా సందర్శించి విజ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉందని సెక్రటరీ తెలియజేశారు. సింగరేణి అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ప్రధాన ఆచార్యులు బోధన సిబ్బంది విద్యార్థులను విజ్ఞాన పర్యటనలకు తీసుకెళ్లి ప్రత్యక్ష ఉదాహరణల ద్వారా విద్యార్థులకు వివరించే చేయాలని కోరారు. భూపాలపల్లి పాఠశాల విద్యార్థులు తమకు ఈ సోలార్ ప్లాంట్ సందర్శన ద్వారా సాంప్రదాయేతర విద్యుత్ వనరు గురించి, సౌర శక్తి విద్యుత్ ఉత్పత్తి గురించి ప్రత్యక్షంగా తెలుసుకోగలిగామని, అందుకు చొరవ తీసుకున్న సెక్రటరీకి, రెస్పాండెంట్ కి ఏరియా జనరల్ మేనేజర్ ఎ. రాజేశ్వర రెడ్డికి, ఎస్ఓటూ జిఎం కవీంద్రకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా..?

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్ద విడివిడిగా అందించాలి**

**ప్రణాళిక ప్రకారం పనిచేస్తే మెరుగైన పారిశుధ్య నిర్వహణ**

**ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేలా పటిష్ట చర్యలు**

**ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోతే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలి**

**ఖమ్మం నగరంలోని సారధినగర్, జూబ్లీ పుర ప్రాంతంలో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**తెలంగాణ కేసరి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 09**

ఇంటికి చెత్త బండి సక్రమంగా వస్తుందా, చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, ఇంటి నుంచి తడి, పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూబ్లీపుర, సారధినగర్ ప్రాంతంలో తిరిగి స్థానికులను అడిగారు. శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని జూబ్లీపుర, సారధినగర్ ప్రాంతాలలో చెత్త సేకరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారి పనులలో నిమగ్నమైన మున్సిపల్ కార్మికులతో కలెక్టర్ ముచ్చటించారు. పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరవుతున్నారా, ఎంతమంది సిబ్బంది గైర్హాజరయ్యారు. వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. మురికి కాల్వలు శుభ్రం చేస్తున్నారా, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. %దీ%ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందిస్తామని, పారిశుధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికుల నుంచి, పై స్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తేనే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని అన్నారు. నగర కార్పొరేషన్ లో కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలని, పారిశుధ్య సిబ్బంది హాజరు పక్కగా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కూడలిలో కొన్ని ప్రదేశాలలో ప్రజలు చెత్త బయట వేస్తున్నారని, అలాంటి ప్రదేశంలో చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం, చెత్త వేయడం వల్ల దోమలు, కోతులతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ ఖాళీ ప్లాట్ లను యజమానులు శుభ్రం చేయకుంటే వెంటనే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలని ఆదేశించారు. విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో అత్యుత్తమ బోధన చేపడుతున్నట్లు, మా దగ్గర అనుభవం నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, పిల్లలకు అవసరమైన వసతులు సమకూర్చామని తెలిపారు. ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు కల్పిస్తున్నామని, మందులు ఉచితంగా అందిస్తున్నామని, మందుల లభ్యత స్టాక్ వివరాలు బోర్డులో తెలిసే విధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్య, వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటుకు ధీటుగా మెరుగైన సేవలు ప్రభుత్వ రంగంలో లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వేములవాడ యువకుడు మృతి



**తెలంగాణ కేసరి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్:-09**

వేములవాడ పట్టణానికి చెందిన 10 మంది అయ్యప్ప భక్తులు గత 24 రోజుల క్రితం కేరళ రాష్ట్రం లోని శబరిమల అయ్యప్ప దర్శనానికి పాదయాత్ర గా బయలుదేరారు ఆంధ్రప్రదేశ్ లోని పెనుగొండ వద్ద గుర్తు తెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో వేములవాడ పట్టణానికి చెందిన వంగపల్లి హరీష్ (28) అనే యువకుడు మృతి చెందాడు.

## రాజేష్ లాల్ కు ఘన నివాళులు

**- నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో..**




**తెలంగాణ కేసరి, ఆర్మూర్, నవంబర్ 9 :**

ఆర్మూర్ పట్టణంలో సీనియర్ మాజీ జర్నలిస్ట్ టీవీ9 రాజేష్ లాల్ మృతి పట్ల నవనథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం నవనథపురం ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ లాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను ప్రెస్ క్లబ్ సభ్యులు గుర్తు చేశారు. వారి కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్ పార్దెం, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ముద్ర కొల, ప్రధాన కార్య దర్శి మహేష్, కోశాధికారి గోజురు మహిపాల్, మాజీ అధ్యక్షులు గంగమోహన్, జర్నలిస్టులు సాత్ పుతే శ్రీనివాస్, బారడ్ గణేష్, చిరంజీవి, షికారి శ్రీనివాస్, వినోద్, అరుణ్, రాజేందర్, వెంకటేష్, విన్సెంట్, శ్రావణ్, గణేష్ గౌడ్, ముఖేష్, దినేష్, ఎశ్వని నితీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన...



**హుజురాబాద్/జమ్మికుంట తెలంగాణ కేసరి నవంబర్ 09**

జనవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ సౌజన్యంతో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని రామన్నపల్లిలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లక్ష్మీ నరసింహ హాస్పిటల్ స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ నిక్కత్,డాక్టర్ తేజస్విని 160 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా జనవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన డాక్టర్ నిక్కత్, డాక్టర్ తేజస్విని లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. నీటిని మురికి గుంటల్లో నిలువ ఉంచరాదని ప్లాస్టిక్ పైపు ముక్కలను చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ బాటిల్లను మురికి కాలువల్లో వేయరాదని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్, పి ఆర్ ఓ సుభాష్, రాజేష్, సిస్టర్లు ప్రసన్న, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు

**మల్కాజిగిరి,నవంబర్ 9, (తెలంగాణకేసరి):**

సబర్బన్ రైళ్లు మరియు బస్సు ప్రయాణికుల సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్‌లో స్వర్ణోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ డీఆర్ఎం లోకేష్ విష్ణుయ్ హాజరయ్యారు. ఆయనతో పాటుగా ఇతర రైల్వే అధికారులు ఎ కె సింగ్, సిపిఎం జిఎస్‌బీ ఫిర్దస్ ఖాన్,డీఎస్ టీ ఇబీడాక్టర్ అనిరుధ్ పార్మర్ ఎస్ ఆర్ డీసీఎంబీ కిరణ్ కుమార్ ఎస్ ఆర్ డీఇఇబీ కె విజయ్ కుమార్, ఎస్ ఆర్ డీ ఎస్ ఓబీ హెచ్ కె విష్ణు చైతన్య, ఎస్ ఆర్ డీఈఈ - ట్రాక్షన్‌బీ శశాంక్ నామ్‌దేవ్, డీఇఎన్ /నార్త్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా అధికారులందరినీ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. మల్కాజిగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధికి, రైల్వే ప్రయాణికుల సంఘం సభ్యులుగా ఈ 50 సంవత్సరాలలో జనరల్ సెక్రటరీ నూర్ అహ్మద్ చేసిన కృషిని అందరూ అభినందించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు శ్రీ వీరస్వామి అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలన సందర్భంగా హర్షిత పాడిన భక్తిగీతం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బాలగంగాధర్, విజయప్రసాద్‌రెడ్డి, సుధ, కరీమ, శంకర్‌రావు, భరద్వాజ్ పరిణం, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక



## రామంజనేయ నగర్ లో ఆర్ సీసీ పైప్ లైన్ పనులు ప్రారంభం



**మల్కాజిగిరి,నవంబర్ 9, (తెలంగాణకేసరి):**
గౌతం నగర్ డివిజన్ పరిధిలోని రామంజనేయ నగర్ లో 22 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఆర్ సీసీ పైప్ లైన్ పనులను శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులు, బీఆర్ ఎస్ గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా తప్పకుండా ప్రదర్శించాలి.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**తెలంగాణ కేసరి వనపర్తి నవంబర్ 9.**
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా తప్పకుండా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లాకేంద్రంలోని మర్రికుంటలోని 179, బండారు నగర్ లోని 153, 155, 156, ఇందిరా నగరలోని 117 పోలింగ్ బూత్ లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం - 7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం - 8 ద్వారా చేయాలని సూచించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకోసం బీఎల్ఓ లు ఇపుడు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు. బీఎల్ఓ అప్లికేషన్ ద్వారా సవరణలు చేయాలన్నారు. ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్,బీఎల్ఓ లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సీఐను సన్మానించిన సామాజిక సేవకుడు తులసి



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, నవంబర్ 9:**
ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో ఇటీవల సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ సత్యనారాయణ గౌడ్ ను పట్టణ సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. పర్యావరణ పరిరక్షణ భాగంగా మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాంతి ప్రబోధకులు గౌతమ్ బుద్ధుని విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు . ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ గారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆర్మూర్ ప్రజలకు రక్షణగా నిలుస్తానని తెలిపి ,పట్వారి తులసి సేవలు అభినందనీయమని, ఎల్లప్పుడు సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయశాఖ స్పెషల్ ఆఫీసర్

**తెలంగాణ కేసరి : ఖమ్మం వైరా నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 9**
వైరా వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినతెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ స్పెషల్ ఆఫీసర్ సురేంద్రమోహన్. ఈ సందర్భంగా సురేంద్ర మోహన్ రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని అన్నారు పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ధాన్య కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ కల్పిస్తుందని తెలిపారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డీఎస్ఓ చందన్ కుమార్ చందన్ కుమార్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు



# సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలి

### జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 09



సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించాలని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ అన్నారు. శనివారం సుజాతనగర్ మండలంలోని దేగలమడుగు గ్రామంలో ఉన్న జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిల్వ ఉన్నపత్తిలో తేమ శాతాన్ని స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతులు వద్ద పత్తి కొనుగోలు జరగాలన్నారు. సీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా తేమ శాతం 8 నుండి 12 మధ్యలో ఉండే విధంగా మార్కెట్ కు తీసుకొచ్చేలా రైతులకు సూచించాలని మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. మిల్లులోనికి పత్తి ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రలతో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటిపి విధానం తదితర అన్ని విషయాల్లో వంటి అవకతవకలకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎన్ని రోజుల్లో ఖాతాల్లో డబ్బు జమ అవుతున్నదని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాట్సప్ చాట్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను రెండు పని దినాల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఎంఎస్ పి ప్రకారం క్వింటాకు 7521 రూపాయలు రైతులకు చెల్లించాలన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా, సీసీఐ కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్ళ విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో సీసీఐ అధికారులు అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి త్రినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లు ఎన్యూమరెటర్ లతో విస్తృతంగా మాట్లాడాలి

**మంత్రులు, ఎమ్మెల్యేల కు సమాచారం ఇవ్వండి**
**దేశం మొత్తం తెలంగాణను గమనిస్తుంది**
**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి**





**తెలంగాణ కేసరి భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 09**
హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఏనుమరెటర్లతో విస్తృతంగా మాట్లాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి


పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి పాల్గొన్నారు. నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతుంటాయి, కలెక్టర్లు ఎన్యూమరెటర్ లతో ఎప్పటికప్పుడు మాట్లాడితే ప్రజల సందేహాలు ఏంటో వెను వెంటనే తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రజల సందేహాలను కలెక్టర్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజల అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని ఆదేశించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కువ సార్లు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా పెద్ద కార్యక్రమం, ఇలాంటి కార్యక్రమాన్ని ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళు తున్న అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. కృశ్చనీర్ పకడ్బందీగా రూపొందించారు. ఎనిమరేటర్లకు బాగా శిక్షణ ఇచ్చారు, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమం ఇది.. మనం చూపే నిబద్ధతపైనే ఈ సర్వే విజయవంతం అవడం ఆధారపడి ఉంటుంది అన్నారు. యావత్ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న కుటుంబ సర్వేను గమనిస్తుందని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే గొప్పగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు ప్రతి చిన్న విషయం కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. సర్వేపై కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలోని అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంత కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ క్షేత్రస్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే లో భాగంగా ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి కుటుంబం యొక్క ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చెయ్యాలని ఆదేశించారు.సర్వేలో ప్రజల నుండి వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఎటువంటి పొరపాట్లుకి తాగు లేకుండానమోదు చేయాలని సూచించారు.సేకరించిన సమాచారాన్ని గోప్యతగా ఉంచాలని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ సేకరించిన సమాచారం వారికి కేటాయించిన కేంద్రాల వద్ద డేటా ఎంట్రీ ఆపరేటర్ ద్వారా సమాచారాన్ని నిర్దిష్ట సమయంలో ఆన్లైన్ చేయాలని ఆదేశించారు.సూపర్ వైజర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షించాలన్నారు.ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, భూమి, రుణాలు, వ్యవసాయం, స్థిరాస్తి, రేషన్ సహా పలు అంశాలపై ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన వివరాలు సేకరించిందన్నారు. సర్వే సమయంలో ఆధార్, ధరణి పాస్బుక్, పాన్, రేషన్ కార్డు, సెల్ఫోన్ నంబర్లు కూడా నమోదు చెయ్యాలి, కాబట్టి ఆయా పత్రాలు దగ్గర పెట్టుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఒక్కో కుటుంబ వివరాల సేకరణకు 10-20 నిమిషాలు పట్టే అవకాశం ఉన్నందున పత్రాలు దగ్గర పెట్టుకుంటే ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు వివరాలు చెప్పడం సులభం అవుతుందని, మొత్తం వివరాలు పూర్తయ్యాక తాను చెప్పిన వివరాలన్నీ నిజమేనని ప్రకటిస్తున్నట్లుగా కుటుంబ యజమాని సంతకం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏవో రమాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలి.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**తెలంగాణ కేసరి వనపర్తి నవంబర్ 9.**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. శనివారం సమగ్ర కుటుంబ సర్వే కీలక దశ నేటి నుంచి మొదలు కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్లు మానిటర్ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. తప్పులు లేకుండా సర్వేను ముందుకు తీసుకెళ్లాలని భట్టి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, సిబ్బందికి వివరాలు చెప్పాలన్నారు. ఇప్పటికే హౌస్ లిస్టింగ్ పూర్తి అయిందని, ఇక సర్వేలో ఎలాంటి పొరపాట్లు, తప్పులు లేకుండా వివరాలు సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేటర్లకు ఎలాంటి అనుమానాలు ఉన్నా సూపర్వైసర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 1392 ఎన్యుమరేటర్ బ్లాక్ లలో, ఎన్యుమరేటర్లు కుటుంబ వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, ప్లానింగ్ శాఖ అధికారులు భూపాల్ రెడ్డి, ఖగవాన్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ బాలికను పెళ్ళి చేసుకుని బలవంతంగా శారీరకం గా కలిసిన వ్యక్తి పై పోక్సో కేసు నమోదు

### నిబంధనలకు విరుద్ధంగా మైనర్ బాలికకు అబార్షన్ చేసిన అమ్మ హాస్పిటల్

**తెలంగాణ కేసరి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్:-09**
సిరిసిల్ల పట్టణం పెద్దూర్ కి చెందిన వ్యక్తి మైనర్ బాలికను పెళ్లి చేసుకుని బలవంతంగా శారీరకంగా కలుసుకొని గర్భం దాల్చిన తరువాత రక్త స్రావం జరుగడం తో సిరిసిల్ల లోని అమ్మ హాస్పిటల్ కి తీసుకువెళ్ళగా వాళ్ళు మైనరు అని తెలిసి కూడా అబార్షన్ చేసి రెండు నెలలు గడుస్తున్నా సంబంధించిన అధికారులకు తెలియపరచకుండా ఉన్నందుకు మరియు అబార్షన్ చేసినందుకు బాలిక ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీసు వారు మైనార్ బాలికను పెళ్ళి చేసుకుని బలవంతంగా కలిసినందుకు అట్టి వ్యక్తి పై పోక్సో కేసు నమోదు చేసి శుక్రవారం రోజు రిమాండ్ కి తరలించినట్టు తెలిపారు అదే విధంగా మైనర్ బాలికకు చట్టానికి విరుద్ధంగా అబార్షన్ చేసిన సిరిసిల్ల కి చెందిన అమ్మ హాస్పిటల్ పై 211 బిఎన్ఎస్, 21 పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు.




## విప్లవ ఉద్దండుడు డివి కృష్ణ

– డివి కృష్ణ విగ్రహావిష్కరణ..



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, నవంబర్ 9:**
కామ్రేడ్ డివి కృష్ణ విప్లవ సైద్యంతిక వేత్త, విప్లవ ఉద్దండుడని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కేజీ రామచందర్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర కార్యదర్శి డివి కృష్ణ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ డివి కృష్ణ విప్లవ ఉద్యమాల వ్యాప్తి కోసం మరణం చివరి వరకు పరితపించిన మహోన్నతుడన్నారు. ఆయన పార్టీలో అతివాద, మితవాద ధోరణలకు వ్యతిరేకంగా 1980 నుండి సైద్యంతిగా పోరాటం చేశాడన్నారు. కమ్యూనిస్టు విప్లవకారులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పంథ మార్చుకొని కార్యక్రమాలను రూపొందించుకుంటేనే పురోగతిలో ఉంటారని ఆయన డాక్యుమెంట్స్ ద్వారా ప్రపంచానికి చాటిన భారత విప్లవ పితామహుడు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల్లో విప్లవ రాజకీయాల ప్రచారం కోసం నడుము కట్టి పనిచేశారన్నారు. ప్రజలు లేని విప్లవం విజయవంతం అవ్వదన్నారు. హీరోలు చరిత్రను మార్చలేరని డాక్యుమెంట్స్ తో ప్రజాతంత్ర విప్లవం అన్న సిద్ధాంతం రూపొందించిన రూపకర్త అన్నారు. ప్రజలు, ప్రజా సంఘాల ద్వారా దేశంలో బలమైన విప్లవ ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని నిరూపించిన ఉత్తమ కమ్యూనిస్టు కామ్రేడ్ డివి కృష్ణ అని అన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించి డివి కృష్ణకు ఘనంగా నివాళు లర్పించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రజాపంతా కార్యాలయం వరకు ప్రజాసంఘాల నాయకులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి దేవరాం అధ్యక్షత వహించగా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వీ కృష్ణ, డివి కృష్ణ కూతురు డి వి దివ్య, డివి కృష్ణ తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డి, సహచరులు ఆశీర్వాదం, పద్మారావు, నిమ్మా నారాయణలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, మల్లేష్, రమేష్, సత్తెవ్వ, రాజేశ్వర్, జి కిషన్, గుమ్ముల గంగాధర్, ఎగ్జాక్టీ కమిటీ సభ్యులు బి కిషన్, దామోదర్, రమా, బాబన్న, అశోక్, సాయి రెడ్డి, రమేష్, ఆకుల గంగారాం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

**ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టండి**
**సర్వేకు సహకరించండి**
**క్షేత్రస్థాయిలో సిబ్బంది వెంట స్థానిక నాయకులు ఉండి అనుమానాలను నివృత్తి చేయండి**
**51వ డివిజన్లో ఇంటింటి సర్వే తీరును పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ తెలంగాణ కేసరి నవంబర్ 09**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శమని,ఈ సర్వే వల్ల ప్రజల యొక్క స్థితి గతులతో పాటు దామాషా ప్రకారం అన్ని రకాలుగా లబ్ది చేకూరే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగరంలోని 51వ డివిజన్ లో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేపై ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.సూపర్ వైజర్లకు ఎన్యూమరేటర్లకు స్థానిక నాయకులు అందుబాటులో ఉండి ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ సర్వేపై ప్రజలకు ఎలాంటి అపోహలు లేకుండా చూడాలని సూచించారు.సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలన్నారు.సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని,ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి రాజకీయ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. సర్వేపై కొందరు చేసే దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు దన్న సింగ్,ఎండి తాజ్,కుర్ర పోచయ్య,నిహాల్ అహ్మద్,కొట్టె ప్రభాకర్, కీర్తి కుమార్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరత నీళ్లు అందక ప్రజలకు అవస్థలు

**-22వ వార్డు కౌన్సిలర్ మాడవేణి నరేష్**



**తెలంగాణ కేసరి కోరుట్ల నవంబర్ 09**
కోరుట్ల పట్టణంలో గత నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారని 22 వ వార్డు కౌన్సిలర్ బిజెపి ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ భగీరత నీళు రాక మున్సిపాలిటీ నుండి ఎటువంటి సహాయ సహకారాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. లక్షకు పైగా జనాభా ఉన్న కోరుట్ల పట్టణంలో నీరు లేని సమయంలో మున్సిపాలిటీ నుండి ట్యాంకర్లతో అందించడం కష్టంగా మారిందని, మున్సిపాలిటీలో ఒకేఒక్క ట్యాంకర్ ఉండడం శోచనీయమని అన్నారు. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంచి నీరు అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి విఫలమయ్యారని, నేటికీ వార్డులలో ఎటువంటి నిధులు కేటాయించకుండా వారి స్వార్థ ప్రయోజనాల కొరకే నిధులు కేటాయించుకుంటున్నారని ఆరోపించారు.

తెలంగాణ కేసరి
ఆదివారం 10 నవంబర్ 2024

## ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలి.

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**తెలంగాణ కేసరి వనపర్తి నవంబర్ 9.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ, రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని మొత్తం 170 ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14 మంది సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. మునిసిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## దీగ్రస్‌లో ప్రచార హెూరు.

### ప్రచారంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.





**తెలంగాణ కేసరి వనపర్తి నవంబర్ 9.**

దీగ్రస్ లో ప్రచార హెూరు లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ప్రచారంలో పాల్గొని మాణిక్ రావు ఠాక్రే గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న నేత ల కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎలక్షన్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శనివారం స్థానిక ఎం.పి. సంజయ్ దేశ్ముక్, పవన్ జైస్వాలతో పాటు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిలు నియోజకవర్గంలోని నేర్ లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందని మాణిక్ రావు ఠాక్రే విజయాన్ని ఎవరు ఆపలేరనీ వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి దీగ్రస్ నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని, అలయన్స్ పార్టీ అభ్యర్థి అయిన మాణిక్రావు ఠాక్రే అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమం లో స్థానిక అలయన్స్ పార్టీల పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనలో ప్రజలు ఇబ్బంది పడొద్దు: మాధవరం కృష్ణారావు.

### కేపి.హెచ్.బి డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే.

తెలంగాణ కేసరి నవంబర్ 09

కూకట్ పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు మౌలిక వసతుల కల్పించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు అన్నారు. శనివారం కేపీ హెచ్ బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావుతో కలిసి డివిజన్ లో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గంలోని డ్రైనేజీ నీళ్లు, వరద నీరు నిలవడంతోపాటు మలేషియా టౌన్షిప్ వద్ద అధిక వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులతో సమస్య గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీలా అపార్ట్మెంట్ వెళ్లే మార్గాన్ని వర్షపు నీరు డ్రైనేజీ నీరు వెళ్లేలా సమస్యను పరిష్కరించేందుకు స్థల యజమానులతో మాట్లాడి పరిష్కరిస్తామని అదేవిధంగా మలేషియా టౌన్షిప్ లోని పలు అపార్ట్మెంట్లలో డ్రైనేజీ నీళ్లు నిలిచిపోవడం వల్ల దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. కాలనీలో ఉన్న కాలనీ వాసులను సమన్వయం చేసుకొని డ్రైనేజీ నీరు వర్షపు నీరు వెళ్లేందుకు పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ ముందుకు వెళుతున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి , మలేషియన్ టౌన్షిప్ అధ్యక్షులు సాయి చౌదరి, కాకర్ల సురేష్ ,ఆదినారాయణ, రాజేష్ , మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు ముఖ్యమంత్రికి లేఖ

### సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణమే జరిపించండి...!

**తెలంగాణ కేసరి భద్రాచలం నవంబర్ 09**

భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్య, వార్షిక కళ్యాణాలలో శ్రీరామచంద్రనామ మార్పును, గోత్ర ప్రవర మార్పుల పై తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసి రెడ్డి శంకర్ రెడ్డి శనివారం లేఖను రాసి పంపారు. భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు ముఖ్యమంత్రికి రాసిన లేఖలో భద్రాచలం ప్రాంతాన్ని రెండు ముక్కలు చేసి ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలిపి భద్రాచలం పట్టణాన్ని మాత్రమే తెలంగాణలో ఉంచడం వల్ల భద్రాచల పట్టణం ఈ ప్రాంతం మొండంలేని తలకాయలా తయారైపోయిందని, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ లేఖ లో పేర్కొన్నారు. ఇటువంటి విపత్కర సమయంలో కేవలం మీ వాగ్దాటితో, మీ నాయకత్వ పటిమతో, దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన కార్యకర్తల మనోభీష్టంతో.. సాక్షాత్తూ జగద్రక్షకుడైన శ్రీరామచంద్రునికి జరుగుతున్న అపచారాన్ని పట్టించుకోని కేసిఆర్ ను, కేసీఆర్ అరాచక పరిపాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత మీది. తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం మీ నిరంతర కృషిఅభినందనీయమని ల్టేఖలో కొనియాడారు. ఈ సందర్భంగా గత కొంతకాలంగా భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సాక్షాత్తు శ్రీరామచంద్రుని పేరును శ్రీరామనారాయణ అనే నూతన దైవనామంగా మార్చి, శ్రీరామ నారాయణ కల్యాణం గా, శ్రీరామ నారాయణ స్వామినే వరాయ అంటూ శ్రీసీతారామచంద్రుల వారి భక్తుల మనోభావాలను గాయపరుస్తూ, నూతన నామధేయంతో శ్రీసీతారాముల కళ్యాణానికి బదులుగా శ్రీలక్ష్మీ నారాయణ కళ్యాణాన్ని జరిపిస్తు న్నారని ల్టేఖ ద్వారా ముఖ్యమంత్రికి తెలిపారు. శ్రీసీతారామచంద్రుల 'వశిష్ట గౌతమస గోత్రాల' తో జరిపించవలసిన శ్రీసీతారాముల కళ్యాణ క్రతువును, శ్రీలక్ష్మీనారాయణుల గోత్ర ప్రవర్లైన 'అచ్యుత సౌభాగ్య గోత్ర ప్రవర్ల' తో 'శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణం' గా జరిపిస్తున్నారని లేఖలో ఫిర్యాదు చేశారు. జగద్రక్షకుడైన శ్రీరామచంద్రునికి జరుగుతున్న దైవాపచరాన్ని గత ప్రభుత్వ అధినేత కేసీఆర్ కు అనేక లేఖల ద్వారా తెలియపరచినప్పటికీ పట్టించుకోక పోగా, శ్రీసీతారాముల కళ్యాణం లో జరుగుతున్న 'గోత్ర ప్రవర' మార్పులను సరిచేసి "శ్రీరామచంద్ర స్వామినే వరాయ" అని సరిచేయవలసిందిగా ప్రార్థిస్తూ రిలే నిరాహార దీక్షల ద్వారా ధర్మబద్ధంగా ప్రశ్నిస్తూ, విజ్ఞప్తి చేస్తున్న శ్రీరామ భక్తులమైన మాపై ఆనాటి ఎస్పీ సునీల్ దత్ నీ, వారి ఆదేశాలతో పోలీసులను మాపై ఉసిగొల్పి, మాపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు బనాయించి, సుమోటో కింద కేసు పెట్టించారని ఆవేదన వ్యక్తంం చేస్తూ లేఖ రాశారు. అయినప్పటికీ భక్త రామదాసు లాగా బాధలను కేసులను భరించడానికి నిశ్చయించుకున్నామని, లేఖలో తెలిపారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం కంకణం కట్టుకున్న మీరైనా భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న దైవాపచారాన్ని పట్టించుకుని, భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే నిత్య, వార్షిక కళ్యాణాలలో జరుగుతున్న దైవాపచరాన్ని, శ్రీరామచంద్ర నామ మార్పును, గోత్ర ప్రవరల మార్పును సరి చేయించి, ఇప్పటి నుండైనా శ్రీసీతారాముల కళ్యాణం లలో "శ్రీరామచంద్రస్వామినే వరాయ" అంటూ "శ్రీసీతారామచంద్రుల గోత్ర ప్రవరల"తో సజావుగా అసలు సిసలు "శ్రీసీతారాముల కళ్యాణం" జరిగేటట్లు చూడాలని భద్రాద్రిప్రాంత పరిరక్షణ సమితి తరపున కోరారు. స్థానికంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో,



1) ఆలయం పేరు శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంగా పిలవబడుతుందని,

2) అర్చక సిబ్బంది గాని దేవస్థానం కార్యనిర్వాహక సిబ్బంది గాని శ్రీరామచంద్ర స్వామి వారి నామాన్ని, పలుకవలసిందేనని,

3) దేవస్థాన నామాన్ని బట్టి, దేవస్థానం ప్రచారం, ఆలయ టికెట్ల పై ముద్రించిన దేవస్థానం పేరును బట్టి జరిపించాలని, శ్రీసీతారాముల కళ్యాణం, శ్రీసీతారామచంద్రులకు సంబంధించిన క్రతువులు మాత్రమేనని, 4) దేవాదాయ శాఖ లేదా దేవస్థానం వారు స్పష్టతనియవలసినది శ్రీసీతారాముల కళ్యాణమా...? లేక శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణమా..??అనేది.. స్పష్టత ఇప్పించాలని

5) శ్రీలక్ష్మీనారాయణుల గోత్ర ప్రవర్లైన 'అచ్యుత సౌభాగ్య గోత్ర ప్రవరల'తో కళ్యాణం నిర్వహిస్తే అది శ్రీలక్ష్మీనారాయణుల కళ్యాణం అవుతుంది తప్ప సీతారాముల కళ్యాణం కాదు! కానేరదని పేర్కొన్నారు.

6) శ్రీ సీతారామచంద్రుల గోత్ర ప్రవరలైన వశిష్ట గౌతమస గోత్రాలు చదివే ప్రసక్తే లేదంటూ భీష్మించుకుని కూర్చున్న దేవస్థాన అర్చక సిబ్బందిపై తగు చర్యలైన తీసుకోండి!

లేదా..

అర్చక సిబ్బంది మొండిపట్టును దేవస్థానం, దేవాదాయ శాఖ అంగీకరిస్తే, టికెట్లపై కూడా ప్రస్తుతం జరుగుతున్న శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణం నే "భద్రాచల శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణం" అని అధికారికంగా ముద్రించమని, ప్రచారం కూడా శ్రీలక్ష్మీనారాయణుల కళ్యాణం అని మాత్రమే ప్రచారం చేయండని, అంతేతప్ప "భద్రాచల శ్రీసీతారాముల కళ్యాణం" అని మాత్రం ప్రచారం చేయకండని! టికెట్లపై ముదిరించకండని తమరు దేవాదాయ శాఖ కు ఉత్తర్వులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. మా శ్రీరామ భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దని లేఖలో పేర్కొన్నారు.

## అర్హులకు సంక్షేమ ఫలాలు అందించేందుకే ఇంటింటి సర్వే

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు దిశానిర్దేశం

**తెలంగాణ కేసరి నిజామాబాద్,(ప్రతినిధి) నవంబర్ 09:**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలనే సంకల్పంతో ఇంటింటి కుటుంబ సర్వే జరిపిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురి కావాల్సిన అవసరం లేదని, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో యావత్తు దేశానికి స్ఫూర్తిగా నిలిచే మహెూన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, ఎన్యూమరేటర్లకు ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియపై తన క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళికా శాఖ చీఫ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష జరిపారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు.సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే వారి సందేహాలు ఏమిటి అనేవి తెలుస్తాయని, తక్షణమే వాటిని నివృత్తి చేయడానికి చొరవ చూపాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించేందుకు సర్వే దోహదపడుతుందని తెలిపారు. హౌస్ లిస్టింగ్ దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత,



అంకితభావంతో పనిచేస్తూ సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తున్నదని, నిబద్ధతతో సర్వే పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమావేశమై సూచనలు చేశారు. సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్ లోని అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని అన్నారు. సర్వేపై ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని అన్నారు.

సమగ్ర సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, సీపీఓ మల్లికార్జున్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

### నాథ్ కంపెనీ మేనేజర్ ఊసయ్య

**తెలంగాణ కేసరి కొత్తగూడెం/ బూర్గంపాడు నవంబర్ 09**

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించిన పొలంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. అదే విధంగా బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన కుందూరు పెద్దారెడ్డి అనే రైతు నాథ్ సీడ్స్ కంపెనీ వారి సంకేత్ అనే పత్తి రకం అన్ని రకాల తెగుళ్లను తట్టుకునే శక్తిని కలిగి ఉండి అతి తక్కువ కాలంలో పంట చేతికి వస్తుందని కంపెనీ మేనేజర్ ఊసయ్య తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ నాథ్ కంపెనీ సీడ్స్ వాడటం ద్వారా అన్ని రకాల రోగాలను తట్టుకొని ఎకరానికి 15 -20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలియజేశారు. ఈ రైతు ప్రదర్శన క్షేత్రాన్ని పరిసర ప్రాంత గ్రామ రైతులు చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాథ్ కంపెనీ సిబ్బంది అశోక్ కుమార్, శైలేశ్వర రావు, రవి, ఆ ప్రాంత రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## తబ్లికే జమాతే ఇస్తేమ కోసం స్థలం పరిశీలన



**తెలంగాణ కేసరి నిజామాబాద్ (ప్రతినిధి): నవంబర్ 09**

నిజామాబాద్ పట్టణంలోని సారంగాపూర్ తబ్లికే జమాతే ఇస్తేమా కోసం స్థలాన్ని శనివారం సందర్శించిన ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ సారంగాపూర్ లో జనవరిలో జరిగే జమాతే ఇస్తేమా సభకు స్థలాన్ని సందర్శించి విద్యుత్ రెవెన్యూ మున్సిపల్ ఆర్డబ్ల్యూఎస్ ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. రెండు రాష్ట్రాలు తెలంగాణ, మహారాష్ట్ర నుండి ముస్లిం సోదరులు 2 లక్షల మంది తో దాదాపు వంద ఎకరాల్లో సభకు హాజరవుతున్నందున ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లను చేయడానికి కసరత్తు మొదలుపెట్టారు. సభకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తామన్నారు.

## 16,17 తేదీలలో తెలంగాణ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీలు





**తెలంగాణ కేసరి నిజామాబాద్ (ప్రతినిధి): నవంబర్ 09**

తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంటును నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 16,17 వ తేదీలలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హమ్ దాన్, సెక్రెటరీ చిల్వేరి సత్యనారాయణ,కోష్ఠాదికారి గంగా కిషన్ తెలిపారు. స్థానిక నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ లో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.70 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ లో గతంలో ఎన్నడూ లేనివిధంగా మొట్ట మొదటిసారిగా రాష్ట్రస్థాయి షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ను క్లబ్ అధ్యక్షులుగా ఉన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధ్యక్షతన ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. టోర్నమెంట్ కు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆఫీసర్స్ క్లబ్ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్క రించినట్లు తెలిపారు. ఈ టోర్న మెంట్లో పాల్గొనే ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో 8712300347 కు సంప్రదించాలని ఆయన కోరారు. ఈనెల 13వ తేదీ వరకు టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీలలో రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల షటిల్ క్రీడాకారులు 35 ఏళ్లకు పైబడి నుంచి 70 సంవత్సరాల వరకు గల క్రీడాకారులు దాదాపు 600 మంది డబుల్స్ షటిల్ పోటీలలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు లక్ష రూపాయల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడాకారులకు ఉచిత వసతి తో పాటు భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ షటిల్ కోర్టు తో పాటు క్యాప్టెన్ హబ్ లో ఆరు షటిల్ కోర్టులలో ఈ పోటీలను నిష్ణాతులైన కోచ్ లు రెఫరీలుగా మ్యాచ్ కంట్రోలర్ గా వ్యవహరిస్తారని వెల్లడించారు. షటిల్ డబుల్ పోటీలకు గాను వెయ్యి రూపాయల ఎంట్రీ ఫీజు తో పాటు వారి ఆధార్ కార్డు వయసు ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని చెప్పారు. 16వ తేదీన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిస్తారని, 17వ తేదీన సాయంత్రం బహుమతుల ప్రధానం ముగింపు కార్యకము ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులతో పాటు స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు కూడా హాజరవుతారని చెప్పారు. ఈ పోటీలను విజయవంతం చేయవలసిందిగా ఆయన జిల్లా ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్రావు, భక్తవత్సలం నాయుడు, స్వామి దాస్, ఫైనాన్స్ కమిటీ కో కన్వీనర్ భవంతి దేవిదాస్, ఏ టి ఎస్ శ్రీనివాస్, రవి రాజ్, రచ్చ మురళి, అరవింద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి.

### కేపి.హెచ్.బి లోని 7వ ఫేజ్ లో చోటుచేసుకున్న సంఘటన. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**తెలంగాణ కేసరి కూకట్ పల్లి నవంబర్ 09**

అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడపడంతో నిండు ప్రాణాన్ని బలిగొన్న ఘటన కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలోని 7వ ఫేజ్ వద్ద శనివారం చోటుచేసుకుంది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం. కట్ట నరసింహమూర్తి(60) అనే వ్యక్తి స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ ఏడవ ఫేజ్ లోని ఎల్.ఐ. జీ 95 లో నివాసం ఉంటున్నాడు శనివారం రోజు తెల్లవారుజామున అంకుర ఆసుపత్రి సమీపంలోని ఫ్లైఓవర్ దాటే సమయంలో టిఎస్.08.ఎఫ్.ఆర్ 4834 చెందిన బుల్లెట్ వాహనం పైన కేపి.హెచ్.బి నుండి హైటెక్ సిటీ వెళ్లే మార్గంలో అతివేగంగా వచ్చి నరసింహమూర్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడి కుమారుడు కట్ట నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తి పైన బి.ఎన్. ఎస్ 106(1) సెక్షన్ కింద కేసు నమోదు చేశామన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.



## సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



**తెలంగాణ కేసరి జిల్లా ప్రతినిధి సిద్దిపేట నవంబర్ 9**

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ కొండపాక మండలం లోని రాంపూర్ కుకునూరు పల్లి మండల కేంద్రం లో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా సందర్శించి ఎన్యుమారేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు అంత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సర్వే ఉద్దేశాన్ని ప్రజలకు క్లుప్తంగా వివరించి వారికి సంబంధించిన సామాజిక, రాజకీయ,ఆర్థిక మరియు కుల వివరాలను ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ప్రభుత్వం అందించిన ఫామ్ లలో నమోదు చేయాలని అన్నారు. ఎవరికైనా సర్వేపై సందేహాలు ఉంటే వాటిని కూడా నమోదు చేసుకొని తమ దృష్టికి తీసుకురావాలని ఎన్యుమరేటర్లకు సూపర్వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దారులు, ఎంపీఓలు తదితరులు ఉన్నారు.

## సమన్యాయం కోసమే సమగ్ర సర్వే

– కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి..



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, నవంబర్ 9:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వేతో రాష్ట్రంలోని ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో జరుగుతున్న సమగ్ర సర్వేలో ఆయన పాల్గొని స్థానిక ప్రజలకు సమగ్ర సర్వే పై విశ్లేషించారు. ఈ సర్వే తో సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన మొదలైన వివరాలతో పొందుపరచబడిన సమగ్ర సర్వే బుక్ లెట్ పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని పదవ వార్డులో అధికారులు సమగ్ర సర్వే నిర్వహించారు. కుటుంబంలోని సభ్యుల వివరాల గురించి అధికారులు అడిగి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ షేక్ మున్ను, మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు కొంతం మంజుల మురళి, వనం శేఖర్, భాగ్యలక్ష్మి శివ, మాజీ వైస్ చైర్మన్ లింగ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె బబ్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టిపంపు గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించిన ఎమ్మెల్యే జారె



**తెలంగాణ కేసరి దమ్మపేట నవంబర్ 9**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం తొట్టిపంపు గ్రామంలో జారే ఆదినారాయణ స్థానికులతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించి స్థానికంగా ఉన్న సమస్యలు పరిశీలించి త్వరలోనే నిధులు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు అనంతరం ఇటీవల మరణించిన పూనెం పాలమ్మ, మెచ్చు భద్రమ్మ చిత్రపటాలకు నమస్కరించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు, అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకొని ఇంటివద్దవిశ్రాంతితీసుకుంటున్న సున్నం రాములమ్మ ని, ఊకే విజయ్కుమార్తెను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకునిఏమైనావైద్యంఅవసరమైతేతననుసంప్రదించాలని ఉచితంగా వైద్యం అందించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ తెలంగాణ కేసరి నవంబర్09**





ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా స త్పతి సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం – 2025లో భాగంగా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు.జిల్లా కేంద్రంలోని ముకరంపురలో వాణినికేతన్ పాఠశాలలో, కొత్తపల్లి లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, రామడుగు మండలం వెదిర ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వారి ఓట్లను తొలగించడంతోపాటు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మార్చిన ఓటర్లు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వన్ పర్సన్–వన్ ఓటు విధానం పాటించాలన్నారు.డబుల్ ఓట్లను తొలగించాలని సిబ్బందికి సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని.. అర్హులు ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు.నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ –6, ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం – 7, సవరణలకు ఫారం – 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు. ఆన్ లైన్ %జశీవతీం.వఎఱ.ఐశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. వారి వెంటఅదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, తహసీల్దార్ రాజేశ్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు డా. చెరుకు సుధాకర్‌ని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక సభ్యులు

**తెలంగాణ కేసరి రంగారెడ్డి జిల్లా బ్యూరో నవంబర్ 9**



తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం, సంక్షేమం కోసం వారి జీవితాల్ని, ప్రాణాల్ని అడ్డుపెట్టి, ఉద్యమంలో ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల త్యాగాల సమాధుల పునాదులమీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు గుర్తింపు కరువైందని రాష్ట్రం ఏర్పడ్డక రెండు సార్లు ముఖ్యమంత్రి ఐన అధికారం అనుభవించిన ఉద్యమ నాయకులు కే.సీ.ఆర్ ఉద్యమకారులను పట్టించుకోలేదు ఉద్యమకారులకు తీరని అన్యాయం చేసినారు.ప్రస్తుతం పాలిస్తున్నట్టి కాంగ్రెస్ పార్టీ ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తించి కుటుంబానికి 250 గజాల నివాస స్థలం ఇస్తామని, ఉద్యమకారులను గుర్తించి ఐ.డి. కార్డులు ఇస్తామని, పింఛన్ ఇస్తామని, అవకాశాలను బట్టి వారి కుటుంబాలను ఆదుకుంటామని నమ్మపలికి వాడుకుని అధికారం చేపట్టి సంవత్సర కాలంగా తాశ్చారం చేస్తూ ఉండడాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ వారికి బహిరంగ సభలలో ప్రకటించి పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంక్షేమ పథకాలను వెంటనే అందించాలని పాలక ప్రభుత్వం మీద వత్తిడి తీసుకు రావాలని దానికి సంభందించిన కార్యాచరణను రూపకల్పన చేసుకోవడం కోసం ఈ రోజు సమావేశం ఏర్పాటు చేసుకొని దానికి డా. చెరుకు సుధాకర్ గారిని ఆహ్వానించి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు వెళ్ళడానికి నిర్ణయం తీసుకోవడం జరిగినది. తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని రాష్ట్ర కమిటి సభ్యులు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుర్జని వెంకటేశం గౌడ్, రామగిరి ప్రకాష్, గొల్లపెల్లి నాగరాజు, సుల్తాన్ యాదగిరి, గుండె రవీందర్, జి. కుమారస్వామి, కూతాడి సుధాకర్, కే. చంద్రశేఖర్ ప్రసాద్, కృష్ణ కుమార్ యాదవ్, గుండ్ల జంగం గౌడ్, పల్లె నర్సింహా గౌడ్, సంగిశెట్టి జనార్ధన్, ఎమ్. డి. అక్బర్ మెదలగు వారు పాల్గొనడం జరిగినది.

## కుల గణన సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**



**తెలంగాణ కేసరి దుబ్బాక ప్రతినిధి నవంబర్ 9**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సామాజిక కుల గణన సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.శనివారంనాడు ఆయన మిరుదొడ్డి లో విలేఖరులతో మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక ,రాజకీయ ,విద్య ఉపాధి తదితర తమ వాస్తవ పరిస్థితులను సర్వే లో నమోదు చెసుకొవాలన్నారు.సర్వే ను సద్వినియోగం చేసుకొవాలన్నారు.దేశం లో ఒబిసి ల జనాభా లెక్కలు 1931 తర్వాత ఈ కులగణన ద్వారా వెల్లడవుతాయన్నారు.ఈ సర్వే ద్వారా ఎస్సి,ఎస్టీ బిసి అన్ని కులాల జనాభా లెక్కలు బయటపడుతాయన్నారు.కుల వివక్షకు గురవుతున్న దళితులు కుల వివక్ష, దేవాలయం లొకి ప్రవెశ నిరాకరణ, దాడుల వివరాలను సర్వే లో చెప్పాలని కొరారు.భూమి లేని కుటుంబాలు,ఉపాధి లేని యువత నిరుద్యోగం సర్వే లో వెల్లడించాలన్నారు.సామాజిక సర్వే ను డిబిఎఫ్ స్వాగతిస్తున్నదని, సర్వే సామాజిక న్యాయానికి నాంది పలుకతుందన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,జిల్లా నాయకులు పి.కిరణ్,లింగం తదితరులు లు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం



**తెలంగాణ కేసరి దమ్మపేట నవంబర్ 9**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం చిల్లగుంపు గ్రామంలో కాకా వెంకటేష్ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ జరిగింది ఈ సభకు ముందు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సభ లో సిపిఐ %ఎశ్రీ% మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దేశ ప్రజల విముక్తి కోసం,ప్రజఉద్యమాల్ని నిర్మిస్తు ప్రజల కోసం తమ అమూల్య మైన ప్రాణాలు అర్పించిన కమ్యూనిస్టుల త్యాగాలు మరవద్దని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలే ప్రాణంగా సిద్ధాంతమే ఊపిరిగా మనసులో నింపుకొని కడుపులో మాట బయట పెట్టకుండా అమరుల ఆశయాలను శిఖరాలకు ఎత్తిచూపుతూ కుటుంబాలను సైతం విడిచిపెట్టి గ్రామ స్థాయి నుంచి ప్రపంచ ప్రజల ఐక్యత కోసం పోరాడి అమరులైనటువంటి పొట్ల రామ నరసయ్య, చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, ఎల్లన్న, లింగన్న, దొరన్న, బాటన్న,ధర్మన్న, కాచినపల్లి అమరవీరులు కోటన్న, పరశురామన్న, చింత లక్ష్మి, నంబూరి సీతారామరాజు, సుసేన, రాయల చంద్రశేఖర్ లాంటి ఎందరో నాయకులు పోలీసుల దొంగ ఎదురుకాల్పుల్లోఅమరులైనారనివారిఆశయాలనుకొనసాగించడమే, మనం వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు అమరుల బాటలో మనమందరం నడుద్దామని దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విదానాలకు వ్యతిరేకంగా, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు మనమందరం పోరాడాలని అన్నారుఈ కార్యక్రమంలో మండల నాయకులుతెల్లం నగేష్ బొగ్గం రాజులు, కుంజా పాపారావు, రాజ్ కుమార్,సోయం నగేష్,బొగ్గం రాము,తొడంబుజ్జి,కాకాబజారువరలక్ష్మి,రాధ,ముత్తమ్మతదితరులు పాల్గొన్నారు.

## దళిత నేత ముత్యాల భూపాల్ కు పరామర్శ

**తెలంగాణకేసరి దుబ్బాక ప్రతినిధి నవంబర్ 9**

దళిత ఉద్యమ నాయకుడు ముత్యాల భూపాల్ ను డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పరామర్శించారు.భూపాల్ తండ్రి ముత్యాల చిన్న బాలయ్య అనారోగ్యం తో మరణించారు. శనివారంనాడు జరిగిన అంతక్రియలలో శంకర్,వివిధ సంఘాల నాయకులు వేణు,కిరణ్ తదితరులు పాల్గొని బాలయ్య కు నివాళులు అర్పించి,కుటుంబానికి సంతాపం ప్రకటించారు



తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక
ఆదివారం 10 నవంబర్ 2024

# మాజీ సీఎం కెసిఆర్ 50 కోట్ల గారడీ జీవో 34

## మహబూబాబాద్ మున్సిపాలిటీ రోడ్లపై నాట్లు వేసిన సిపిఐ కౌన్సిలర్లు వార్డు ప్రజలతో సిపిఐ వినూత్న నిరసన



**తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ :9**

మహబూబాబాద్ మున్సిపాలిటీకి గత ఎన్నికలముందు జనవరి 30 2023న నూతన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభానికి వచ్చిన మాజీ సి ఎం మహబూబాబాద్ మున్సిపాలిటీకి 50 కోట్లు ఇస్తున్నట్టు ప్రకటించి బూటకపు జీవోలు ఇచ్చి మహబూబాబాద్ పట్టణ ప్రజలను మోసం చేసారని శనివారం రూ. 50 కోట్ల గారడీ జీవో 34 అంటూ రోడ్లపై నాట్లు వేసి సి పి ఐ కౌన్సిలర్లు వార్డు ప్రజలతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ జీవోలు ఇచ్చి మానుకోట ప్రజలను మోసం చేశారన్నారు. మానుకోట మున్సిపాలిటీకి 50 కోట్లు ఇస్తున్నట్టు ప్రకటించి ఇవ్వలేదన్నారు. 50 కోట్లు వస్తాయని మానుకోట మున్సిపాలిటీలో ప్రధాన పనులు 22,36 వార్డుల్లో కలిపి 470 పనులకు టెండర్లు పూర్తి చేసి , నాడు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మా కేసీఆర్ నిధులు అంటూ వార్డ్ వార్డు తిరిగి ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు ఆ నిధులు రాలేదన్నారు. సిపిఐ కౌన్సిలర్లుగా మున్సిపాలిటీ సమావేశాల్లో ప్రజా క్షేత్రంలో నాటి నుండి దశలవారీ ఆందోళనలు నిర్వహించడం జరిగిందన్నారు. తాంబూలాలు ఇచ్చాం కొట్టుకు చావండి అనే చందంగా జీవోలు ఇచ్చి నిధులు విడుదల చేయకుండానే కోట్లు కోట్లు 50 కోట్లు అంటూ గారడి జీవోలు ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తనకు తానే తన అనుచరులతో ఇష్టారీతి చర్యలతో మున్సిపల్ పాలక పండలికి కౌన్సిలర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండానే ఏకపక్ష నిర్ణయాలతో రచ్చ రచ్చ చేసి ఒంటెద్దు పోకడలకు పోయినారన్నారు. 50 కోట్లు కాదు కదా నయా పైసా మానుకోట మున్సిపాలిటీకి రాలేదన్నారు. కేసీఆర్ వస్తున్నాడని మానుకోట ప్రజలు ఇంటి పన్నులు కట్టిన డబ్బులు జనరల్ ఫండ్ తో కోటి రూపాయలతో ఏర్పాట్లు చేశారన్నారు. మరియు కేటీఆర్ వస్తున్నాడని 50 కోట్లు వచ్చాయని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు 50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పైలాన్ ఏర్పాటు చేసిన మానుకోట ప్రజల జనరల్ ఫండ్ రూపాయలు ఒక కోటి 50 లక్షలు వృధా అయినా కూడా ఇస్తామన్న 50 కోట్ల రూపాయలు నాడు ఇవ్వలేదన్నారు. ఇది నాటి బీఆర్ఎస్ పాలకవర్గం మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ నాటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ ల దగాకోరు చర్యలు సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న 50 కోట్ల నిధులు రాలేదన్నారు. వివిధ వార్డుల్లో విలీన గ్రామాల్లో అంతర్గత రోడ్లు అంతర్గత సీసీ డ్రైనేజీలు వస్తాయని ప్రజలు ఎంతో ఎదురుచూశారన్నారు ప్రజల ఆశలను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిరి చేశారన్నారు. 2018 మానుకోట మున్సిపాలిటీకి నాటి పురపాలక మంత్రి కేటీఆర్ రెండు కోట్లు కేటాయిస్తూ జీవో నెంబర్ 367 ఇస్తే నాటి స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ కొందరు టిఆర్ఎస్ కౌన్సిలర్లు నిధులు రాకుండా అడ్డుపడ్డారని అన్నారు. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసి మానుకోట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆరు వార్డులలో నిరసన కార్యక్రమం చెపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో 36 వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి నర్రా శ్రావణ్ వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా మేక వీరన్న మాలోతు రవీందర్ ఎండి మహమూద్ చిదిరాల జ్ఞానేశ్వర్ తోట రాజకుమారి ఈరోజు పద్మ మంద శంకర్ మైస శ్రీనివాస్ గార రవిచంద్రబోస్ కూరాకుల పాల్ తండా శ్రీనాథ్ నక్క నాగార్జున నటరాజు కోన సత్యం శ్రీనివాస్, విజయ్ విక్రం దొనికేని రమేష్ బీదర్ సునావత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగయాత్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి ఏబీవీపీ వినతి పత్రం



**తెలంగాణ కేసరి ఉప్పల్ నవంబర్ 9**

ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఉప్పల్ భగాయత్ లో ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని డివిజన్ లో నీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగిందని భగాయత్ లో ఏర్పాటు చేయాలనే కోరడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి ఉప్పల్ జోన్ కన్వీనర్ బుర్ర అఖిల్ , బి ఆర్ యస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**తెలంగాణకేసరి, ఆర్మూర్, నవంబర్ 9:**

ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ గౌడ్ ను బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఈ. గంగాధర్ పూలమాలలు, శాలువాతో శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఆర్మూర్ లో శాంతిభద్రతలను పరిరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పోల సుధాకర్, మీర శ్రావణ్, యువజన విభాగం మండల అధ్యక్షుడు అగ్గు క్రాంతి, 30వ వార్డు యువజన విభాగం అధ్యక్షుడు మాక్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

**- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి**



**తెలంగాణ కేసరి ఉప్పల్ నవంబర్ 9**

సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ సర్కిల్లోని ఉప్పల్, చిలుకానగర్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షామిలి రూ. 60వేలు, ఎం.శ్రీనివాసులు రూ. 55వేలు, రియాజుద్దీన్ రూ. 60వేలు, షాహీం హమిద్ రూ. 60వేలు, భారతి రూ. 60వేలు, అనూష రూ. 60వేలు, రామచందర్‌రెడ్డి రూ. 60వేలు, మల్లేష్ రూ. 60వేలు, శృతి రూ. 60వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగం రెడ్డి ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి ,నల్లవెలి మహేష్ ముదిరాజ్ అస్లాం ,మేకల మధు ,తుమ్మల రాజేందర్ రెడ్డి ,కిరణ్ ,వాహెద్ పాల్గొన్నారు

## రామంతాపూర్ సమగ్ర సర్వేలో పాల్గొన్న జోనల్ కమిషనర్, డిసి, కార్పొరేటర్ బండారు శ్రీ వాణి వెంకట్రావు



**తెలంగాణ కేసరి ఉప్పల్ నవంబర్ 9**

రామంతపూర్ డివిజన్ పరిధిలో ఈ నెల ఆరో తారీఖున ఇళ్లకు స్టిక్కర్లు అంటించిన అధికారులు శనివారం సమగ్ర సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తో పాటు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ఇతర అధికారులు పాల్గొన్నారు. సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లకు సర్వేలు తప్పులు దొరలకుండా ఏ విధంగా చేయాలో అనే విషయాలపై జోనల్ కమిషనర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సముద్ర సర్వేకు ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇళ్ల వద్దకు వచ్చే సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని, కుల విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## సిపిఎం మహబూబాబాద్ రూరల్ మండల కార్యదర్శిగా దుడ్డేల రామ్మూర్తి ఎన్నిక



**తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ :9**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఐ (ఎం) మహబూబాబాద్ రూరల్ మండల కార్యదర్శిగా కామ్రేడ్ దుడ్డేల రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ రూరల్ మండలం ఎనిమిదవ మహాసభ శుక్రవారం మహబూబాబాద్ లో ఘనంగా జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం 9 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నామన్నారు. కమిటీ సభ్యులుగా కుర్ర మహేష్, ఇస్లావత్ జోగ్య నాయక్, చేపూరి గణేష్, వెలిశాల సుధాకర్, నాగెల్లి సురేష్, చందా నరసింహారావు, డి బ్రహ్మం, బాలు నాయక్ ఉన్నట్లు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో రూరల్ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీని విస్తరించేందుకు కృషి చేయాలని మహాసభ నిర్ణయించిందన్నారు. నిర్మాణ కర్తవ్యాలను అమలు చేయడానికి కార్యకర్తలకు అవసరమైన రాజకీయ శిక్షణలతో చైతన్యం పంచుకోవాలని భావించినట్లు ఆయన వివరించారు. ఈ మహాసభలను విజయవంతం చేసి నూతన కమిటీకి సహకరించిన జిల్లా నాయకత్వానికి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి: జోనల్ కమిషనర్ రవికిరణ్



**మల్కాజిగిరి, నవంబర్ 9, (తెలంగాణకేసరి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ రాజు తో కలసి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ విజయ్ నగర్ కాలనీలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ఇందులో భాగంగా డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ నివాసం వద్ద సిబ్బంది నిర్వహించిన కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సర్వేలో గుర్తించినకుటుంబ వివరాలను తప్పులు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని ఆన్ లైన్ లో పొందు పరచా లని అధికారులు,సిబ్బందిని ఆదేశించారు. ఈ సర్వేలోఏ ఒక్కఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహిం చాలన్నారు. సర్వేకు వచ్చే అధికారులకు ప్రతి ఒక్క కుటుంబం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సర్వే సమయంలో ఏ సమస్య అయినా తలెత్తితే వెంటనే ఎన్యూమరేటర్లు, తమ పైఅధికారులకు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటుగాకాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, సంపత్ రావు, నాగేష్, శంకర్రావు, రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్‌లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పర్యటన



**మల్కాజిగిరి,నవంబర్ 9, (తెలంగాణకేసరి):**

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్‌లో శనివారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పర్యటించారు. స్థానికులను కలిసి కాలనీలోవారు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోర్వెల్ రిపేరు, కొత్త పోల్స్ , త్రీ ఫేస్ లైన్స్, డ్రైనేజ్ మరమత్తులు చేయించాలని కాలనీ వాసులు, కార్పొరేటర్ ను కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఆమె మాట్లాడుతూ...స్థానికులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నీవీలైనంత త్వరలో పరిష్కరిస్తానని చెప్పారు. వెంటనే సంబంధిత అధికారులను ఈ కాలనీకి పిలిపించి, వారికి అక్కడి సమస్యలను వివరించారు. వెంటనే మర మత్తు పనులు చేపట్టాలని కార్పొరేటర్ ఆదేశించారు. ట్రాన్స్ కో, ఇంజనీరింగ్, వాటర్ వర్క్ మేనేజర్లు కృష్ణ ప్రసాద్, ఉదయ్ పాల్గొన్నారు.

**అంగన్వాడీ సెంటర్ ను సందర్శించిన కార్పొరేటర్**

అలాగే సాయినగర్ లోని గవర్నమెంట్ స్కూల్, అంగన్వాడీ సెంటర్ ను సందర్శించిన కార్పొరేటర్, సమస్యలను పరిశీలించారు. ఈస్కూల్ లో పారిశు ధ్యంపనులు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. స్కూల్ వద్ద తరచుగా పోలీస్ పెట్రోలింగ్ కూడా ఏర్పాటు చేయాలని నేరేడ్ మెట్ సీఐ సందీప్ కి ఫోన్ చేసి కోరారు. కాలనీ అధ్యక్షులు ఉపేందర్, కార్యదర్శి రమేష్, జగదీష్ చారీ, చంద్రమౌళి,వెంకటేష్, రమాదేవి,సుజాత,పద్మ,సుమతీ,సంగీత, సోమేష్, ధన రాజు,పందు,కృష్ణ,రాజేష్, ఓం ప్రకాష్, సాయి సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే నువ్వు పరిశీలించిన ఆర్డిఓ



**తెలంగాణ కేసరి, ఆర్మూర్, నవంబర్ 9:**

ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆర్డిఓ రాజ గౌడ్ శనివారం ఆక స్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఇండ్ల వద్ద ఎన్యుమరేటర్ లు ఏవి ధంగా వివరాలు సేకరించి సర్వే చేస్తున్నారో పరిశీలించారు. ప్రభుత్వం పేర్కొన్న అన్ని అంశాలను కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు అడిగి తెలుసు కుని నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు పాల్పడవద్ద న్నారు. ఆ యన వెంట ఎంపీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి హారిక, జిపి సిబ్బంది ఉన్నారు.

# దున్నే వారికే భూమి నినాదం నేటికీ కీలకమే

## విప్లవోద్యమంలో ప్రతిఘటన పోరాటం ప్రధానాంశమే. ప్రజా యుద్ధ పంథా ను సమున్నతంగా నిలబెట్టిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నూతన ప్రజాస్వామిక విప్లవానికి మార్గదర్శకుడు ఆర్.జనార్ధన్,మామిడాల బిక్షపతి, జిల్లా కార్యదర్శులు, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ.




తెలంగాణ కేసరి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 09

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం దున్నే వారికే భూమి నినాదం నేటికీ కీలకంగానే ఉంటుందని,నేడు చూడడానికి భూస్వాములు అంతగా లేనప్పటికీ ప్రజలకు చెందాల్సిన భూమి వివిధ రూపాలలో ఆక్రమణలోనే ఉన్నదని,భవిషత్ లో భూపోరాటాలు పెద్ద ఎత్తున తన్నుకు వస్తాయని,విప్లవోద్యమం లో ప్రతిఘటన పోరాటం అనేది అత్యంత ప్రధానంగా ఉంటుందని,సీపీఐ ఎం.ఎల్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి దీర్ఘ కాలిక ప్రజా యుద్ధ పంథా ను సమున్నతంగా నిలబెట్టాడని ఆ పంథాలో మరింత బాధ్యతా యుతంగా,దృఢంగా ముందుకు సాగాలని రెండు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ల జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్ధన్,మామిడాల బిక్షపతి లు పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వ వర్ధంతి సందర్భంగా ఆలేరు కమలమ్మ - జనార్ధన్ ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ జరిగింది.ఈ సభకు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా భారత విప్లవోద్యమంలో పశువులు బాసిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి తో పాటు,అనేకమంది కమ్యూనిస్టు విప్లవకారులకు రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో జనార్ధన్, బిక్షపతి లు మాట్లాడుతూ,ముళ్ళు,రాళ్ళు అవాంతరాలు,ఆటు పోట్లు,ఇబ్బందులు,అక్రమ అరెస్టులు,జైల్ జీవితం,నిర్బంధాలన్నింటిని ఎదుర్కొని దీర్ఘ కాలిక సాయుధ ప్రజా యుద్ధ పంథాలో జీవితాంతం కొనసాగడం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి లాంటి విప్లవ కారులకే సాధ్యమని అన్నారు.భూస్వామ్య వ్యవస్థ ను నాశనం చేస్తూ, రాజ్యం సాగిస్తున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడుతూ,ప్రజలు,రైతులు,కార్మికులు మొత్తం అశేష ప్రజానీకాన్ని ఒక్కటి చేసి వేలాది ఎకరాల పంట భూములను ప్రజా పోరాటాల ద్వారా సాధించి పెట్టిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విప్లవానికి మార్గదర్శకుడని అన్నారు.నేడు దేశంలో అధికారంలో ఉన్న బీ.జే.పీ మోడీ ప్రభుత్వం మావో హిస్టు కమ్యూనిస్టు విప్లవకారులను నెలలో,రెండు నెలల్లో లేకుండా చేస్తామని చెప్పడమంటే ఈ దేశంలో ఉన్న కోట్లాది రూపాయల ప్రజా సంపదను సామ్రాజ్యవాదులకు,బడా కార్పోరేట్ సంస్థలకు దోచిపెట్టడంలో భాగంగానే అనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని,మోడీ లాంటి దేశ తిరోగమన విధానాలను అనుసరిస్తున్న,దేశ ద్రోహ కరమైన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ పోరాటాలలోకి ముందుకు రావాలని కోరారు.బీ జే పీ అనుసరిస్తున్న మతోన్మాదం,హిందూత్వం,కాశాయికరణ,ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే మతం అనే ఆలోచన ప్రజల విచ్ఛిన్నతకు,ఐక్య మతాన్ని దెబ్బతీయడానికి బీ జే పీ రాజకీయ ప్రయోజనాలకు అంతిమంగా ఈ దేశాన్ని సామ్రాజ్యవాదులకు అమ్మివేయడానికి దారితీస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికి ఎన్నికలలో చేసిన ప్రధానమైన హామీలు మహిళలకు నెలకు 25 వందల రూపాయలు లాంటివి అమలు చేయలేకపోతుందని,హైడ్రా,మూసీ ప్రక్షాళన పేరుతో అసలు విషయాల నుండి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పూనుకుంటుందని,హైడ్రా చర్యల వల్ల ముప్పయి సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలను దౌర్జన్యంగా వెళ్లగొడుతున్నారని విమర్శించారు.ఇంకా ఈ సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అద్యక్షులు కల్లెపు అడవయ్య,చిర బోయిన రాజయ్య,ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు,పీ వై ఎల్ జిల్లా అద్యక్షులు మారజోడు సిద్దేశ్వర్, రాచకొండ ఉదయ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల నాయకులు మామిడాల సోమయ్య, కర్రె పాండరి, అన్ రెడ్డి బాల్ రెడ్డి,వగ్గు మల్లయ్య, పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి,చిర బోయిన కొమురయ్య, ఏనుగుల నరసమ్మ,ఇక్కిరి శ్రీనివాస్,వంగాల మధుసూదన్ రెడ్డి,చిర బోయిన బాలయ్య,వంగాల నర్సింహారెడ్డి, మోటే అంజయ్య,మామిడాల బాలమల్లేష్, కుర్రి సత్యనారాయణ,శికిలం వెంకటేష్ శికిలం కుమారస్వామి పంజాల మురళి కొంగర సాయిరాం, ఏనుగుల ఎల్లయ్య,ఏనుగుల ఉదయ్,గడ్డం యాదగిరి,మామిడాల భాను చందర్, మామిడాల మధు,గోవిందు పరమేష్,పుప్పాల సిద్దులు,పుండరీకం,బరిగే రాములు,మారజోడు కుమార్,అయిల యాకయ్య,గిరి రాంచందర్, బూష శ్రీశైలం,కడకంచి అంజయ్య, కడకంచి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఒగ్గు కళాకారుడు సుక్క సత్తయ్య వర్ధంతి

### నివాళులు అర్పించిన కురుమ సంఘం ప్రతినిధులు, సభ్యులు



తెలంగాణ కేసరి ఉప్పల్ నవంబర్ 9

ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య వర్ధంతి సందర్భంగా కురుమ సంఘం ప్రతినిధులు సభ్యులు ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు జన్ని రఘు కురుమ, గోరిగే మల్లేష్ కురుమ( అడ్వకేట్ ), గొరిగె ఐలయ్య కురుమ, గొరిగి పెద్ద మల్లేష్ కురుమ, మోటి నరసింహ కురుమ, సోమ జంగయ్య కురుమ, గొరిగె నరసింహ కురుమ, కురుమ సంఘం కమిటి సభ్యులు, అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, వైస్ ప్రెసిడెంట్ కొండ్ర హనుమంతు కురుమ, గొరిగె బాల మహేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ ఉప్పల్ జోన్ అధ్యక్షుడు రేవు కిష్టయ్య కురుమ, ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలు కురుమ, ప్రచార కార్యదర్శి కర్రె శ్రీనివాస్ కురుమ, సభ్యులు నర్రి మహేందర్ కురుమ, కోశిక సత్యనారాయణకురుమ, జన్ని సాయి కుమార్ కురుమ, యువత సలహాదారుడు గొరిగే ఐలేష్ కురుమ, యువత అధ్యక్షులు ముత్యం గారి రాకేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి కరికె మహేష్ కురుమ, సభ్యులు ఎర్ర వెంకటేశ్ కురుమ, బర్ల బాలరాజ్ కురుమ, ఎర్ర రాజు కురుమ, ఎర్ర కృష్ణ కురుమ, అలె వెంకటేష్ కురుమ, మరాఠీ శీను కురుమ, మహిళా కమిటీ అధ్యక్షురాలు బట్కిరి మంజుల, సోమ్ బాలమణి, కెమిడీ ఇందిరా, ముత్యం గారి లత, ఏనుగు ధనలక్ష్మి మంగ, మంగమ్మ, గొరిగే సుజాత, గొరిగే శైలజ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆసరాగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



తెలంగాణ కేసరి ఆత్మకూరు యం నవంబర్ 9 యాదాద్రి

యాదాద్రి భువనగిరి:జిల్లా ఆత్మకూరు (యం) మండలం కోరటికల్ గ్రామంలో కారంపూడి శాంతమ్మ వయస్సు 90సంవత్సరాలు ఆనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని కోరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, బీఆరెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి,కులపెద్దలు సుల్తాన్ సత్తయ్య ,ఎలగందుల మధుసుధన్, శ్రీరాముల సత్యనారాయణ, ఎలగందుల భాస్కర్, శ్రీరాముల దత్తు, అర్చన పెల్లి నగేష్, కోమటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాయజ్ఞంలా కొనసాగుతున్న మన ఊరు మన బాధ్యత కార్యక్రమం

### గ్రామాల పునర్జీవనమే లక్ష్యం: బీపీ నాయక్

### వందల మందికి స్ఫూర్తి నింపే కార్యక్రమం, అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తాం: ఎంపీఓ వీవీ శాస్త్రి



తెలంగాణ కేసరి : ఖమ్మం వైరా నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 9

బోనకల్: పరిసరాల పరిశుభ్రతకు, సామాజిక బాధ్యతకు అనుసంధానంగా, గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కార్యక్రమం లిమన ఊరు మన బాధ్యత రెండవ శనివారంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావడమే ధ్యేయంగా మొదలుపెట్టిన ఈ కార్యక్రమం మహా యజ్ఞముల కొనసాగుతుందని, ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎవరు అడ్డు వచ్చినా ఈ బృహత్కర కార్యక్రమం ఆగదని, గ్రామాలకు పునర్జీవనం తీసుకొచ్చే ఆశయాన్ని ఆపలేరని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక ఎస్సీ కాలనీ వీధుల నుండి గ్రామ బొడ్రాయి వరకు పరిశుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమం పిలుపుమేరకు ఎంతోమంది గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కదం కదం తొక్కి వీధులను పరిశుభ్రం చేయడంలో సహాయ సహకారాలు అందించారు. ఈ మార్పు చాలా ఆనందాన్నిచ్చిందని తెలియజేశారు. కార్యక్రమం కొనసాగుతుండగా మండలం పంచాయతీ అధికారి వ్యాకరణ వెంకట శాస్త్రి వచ్చి కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు, ఇది చాలా మంచి పని అని, వందల మందికి స్ఫూర్తినిస్తుందని కితాభించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను, అన్నెపాక అరుణ్,అన్నెపాక ప్రసాద్, అంతోటి శ్రీను, బాబు, అచ్యుత్ పవన్, అంతోటి చంద్రం, శ్రీను, రాముడు, అనిల్, గోపి, సూరి, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, పాపగంటి వెంకటరత్నం,అన్నపాక సుధారాణి, మంగమ్మ,అన్నెపాక ఏడుకొండలు, రమేష్ నాయక్, గోపి, తరుణ్, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,

తెలంగాణ కేసరి: కమలాపూర్: నవంబర్: 9:



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో చేప పిల్లలను ఒదిలిన హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.చేప పిల్లల పంపిణీ కార్యక్రమం అనంతరంఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ,గత కేసీఆర్ ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలిచిందని గత ఏడాది ఇదే చెరువులో మూడు లక్షల 30 వేల చేప పిల్లలను పంపిణీ చేస్తే... నేడు ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 1,65000 చేపలను వదలడం ఏంటని ప్రశ్నించారు.మత్స్యకారులకు అన్యాయం చేస్తే ఊరుకోమని వారికి అండగా పోరాడతామని స్పష్టం చేశారు.గత కేసీఆర్ ప్రభుత్వం నియోజకవర్గంలో 294 చెరువులకు 60 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశామని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 26లక్షల చేప పిల్లలను పంపిణీ చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేసీఆర్ హుజురాబాద్ నియోజకవర్గాన్ని దళిత బంధు కింద పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిందని గత ప్రభుత్వం నిధులు కేటాయించారని,ఈ ప్రభుత్వం మిగతా దళిత బంధు నిధులను అందించకుండా దళితులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతుందని,వారికి వచ్చే నిధులు పూర్తిస్థాయిలో అందించే వరకు దళితుల పక్షాన పోరాడతానని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడికాపులు కాస్తున్నారని,ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,వెంటనే ధాన్యం కొనుగోళ్ళు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించిన దినేష్

### - అక్రమ అరెస్టులకు భయపడేది లేదు,

### - బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్,



తెలంగాణ కేసరి: కమలాపూర్: నవంబర్: 9 :

దళితులకి అండగా నిలిచిన కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టు నీ తీవ్రంగా ఖండించిన టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మాట్లా దినేష్

రెండవ విడత దరఖాస్తులు ఎమ్మెల్యేకు ఇవ్వండానికి వచ్చినా దళితుల కోరిక మేరకు అంబేద్కర్ కు పూల మాల వేసి నిరసన చెయ్యాలని కోరిన దళితుల కోరిక మేరకు వచ్చినా ఎమ్మెల్యే నిరసర చేస్తూన్న క్రమం లో అక్రమ అరెస్టు చేసి దళితుల పైనా లాటి తో కొట్టి రక్తాలు వచ్చేలా కొట్టడం బాధాకరం పక్క రాష్ట్రాల్లో దళితుల పైన దాడులు చేస్తున్నారు. అనిలల్లో చూశాం కానీ తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు హుజూరాబాద్ లో ప్రత్యేకంగా చూస్తున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలా దాడులు చేస్తే భయపడే ప్రసక్తే లేదు మా దళిత బందు వచ్చె వరకు మా పోరాటం ఆగదు అక్రమ కేసులకి లాటి దెబ్బలకి భయపడే ప్రసక్తే లేదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి

### స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



తెలంగాణ కేసరి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ :9

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కురవి మండల కేంద్రం లో ఇంటింటి కుటుంబ సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా 4, మున్సిపల్ పరిధిలు ,18 మండలాలు సర్వే కోసం (1884) మంది ఎన్యుమినేటర్స్, (186) మంది సూపర్వైజర్లు, (18) మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు.గత మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతులు అధికారులు సిద్ధంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు, కలెక్టర్ వెంట కురవి ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ కేసరి

తెలుగు దిన పత్రిక

ఆదివారం 10 నవంబర్ 2024

## దళిత బంధు రాని దళితల కుటుంబాల ధర్నాతో

# దద్దరిల్లిన హుజూరాబాద్ చౌరస్తా



**వేల మంది దళితులతో ధర్నాకు కదిలిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**దళిత కుటుంబాలు పిలుపు మేరకు హుజురాబాద్ చౌరస్తాలా అంబేద్కర్ కి పూలమాలవేసి ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**ధర్నాని అడ్డుకొని ఎమ్మెల్యే, దళితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

హుజురాబాద్ తెలంగాణ కేసరి నవంబర్ 09

దళిత బంధు రెండో విడత వెంటనే విడుదల చేయాలంటూ, రెండో విడతకు సంబంధించి శనివారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే ఇంటి వద్ద ఏర్పాటుచేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున దళితుల దళితుల కుటుంబాలు హాజరయ్యాయి. దరఖాస్తుల స్వీకరణ మొదలు పెట్టకముందే కొంతమంది దళితులు కౌశిక్ రెడ్డిని మీరు మా మా వెంట అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ధర్నా చేసి దరఖాస్తు స్వీకరణ చేస్తే బాగుంటుందని అన్నారు. దళితులను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి ప్రసంగం ప్రారంభించడంతో దళిత బందు కోసం మా వెంట ఉంటారా మాకోసం పోరాడుతారా లేదా అంటూ దళితులంతా ముక్తకంఠంతో కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రాణమైన ఇస్తా మీకోసం అని చెప్పారు. అనుకున్నదే తడువుగా దళితను అందరితో కలిసి ధర్నా కోసం చౌరస్తా వైపు కదిలారు. ఇంట్లోంచి బయటకు వస్తున్న కౌశిక్ రెడ్డిని పోలీసులు నిలువరించాలని చూసిన ఎంతకు వినకుండా వేల మందిని వెంట వేసుకొని అంబేద్కర్ చౌరస్తా కు కదిలాడు. అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం డప్పు కొడుతూ ధర్నాకు దిగారు. పోలీసులు ఎంత వారించినా దళితులు సైతం పోలీసులతో వాగ్వాదానికి దిగి తమకు రెండవేళ దళిత బంద్ వెంటనే అందించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ధర్నాకు దిగిన కౌశిక్ రెడ్డికి పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వానం జరిగింది. పోలీసులు ఎంత ప్రయత్నించినా కౌశిక్ రెడ్డి వినకుండా ధర్నాకు దిగారు. కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసేందుకు పోలీసులు ఎన్ని ప్రయత్నాలు చేసినా దళితులంతా అడ్డుగా నిలుచున్నారు. కొంతమంది పోలీసులు తీసుకువచ్చిన వాహనాలకు అడ్డం పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి కౌశిక్ రెడ్డిని నాటకీ అప్పటి నాటకీయ పరిణామాల మధ్య అరెస్ట్ చేశారు. అనంతరం కోపంతో రగిలిపోయిన దళితులంతా కలిసి ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ చౌరస్తాలో బైటాయించారు. కౌశిక్ రెడ్డి వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళితులంతా కలిసి మా కోసం కొట్లాడే నాయకున్ని ఎలా అరెస్టు చేస్తారంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సుమారు రెండు గంటల పాటు పోలీసులు ఎంత నెట్టేసిన తిరిగి ధర్నాకు దిగారు. ఒకవైపు పోలీసులు ధర్నా విరమింప చేస్తుంటే మరోవైపు మరికొంతమంది వచ్చి ధర్నాకు కూర్చున్నారు. ధర్నాకు దిగిన దళితులు ఎంతకు వినకపోవడంతో కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు హుజురాబాద్ జమ్మికుంట సిఐలు తిరుమల్ గౌడ్, వరగంటి రవి దన్నను విరివింపజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొలుగు సృజన, పూర్ణచందర్, మారెపల్లి సుశీల తోపాటు దళిత సంఘాల నాయకులు దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు అస్వస్థత....దళిత బంధు రెండో విడత విడుదల చేయాలంటూ ధర్నాకు దిగిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి పోలీసులకు మధ్య జరిగిన తోపులాటలో ఎమ్మెల్యే అస్వస్థతకు గురయ్యారు. తోపులాటలో అస్వస్థతకు గురైన ఎమ్మెల్యేను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు.

**కేసులు పెట్టిన, ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

దళిత బంధు రెండో విడత విడుదల సందర్భంగా అస్వస్థతకు గురి అయిన అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తనపై ఎన్ని కేసులు పెట్టిన చివరకు తన ప్రాణం పోయినా దళితులకు అండగా ఉంటానని ఆయన అన్నారు. దళిత బంధు రెండో విడత విడుదల చేసే వరకు ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దళిత కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 12 లక్షలు ఇస్తానని చెప్పారని, వెంటనే ప్రతి దళితునికి 12 లక్షలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు బాధితులందరికీ కెసిఆర్ వారి అకౌంట్లో వేసిన పదిలక్షలను ఫ్రిజింగ్ ఎత్తివేసి వారికి ఇవ్వాలని అన్నారు. దళిత బందు ఇవ్వకుంటే ఇంతకంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఆదివాసీ హక్కుల (తుడుం దెబ్బ) జిల్లా మహాసభలను విజయ వంతం చేయండి...

– రాష్ట్ర కన్వీనర్ బూర్స పోచయ్య...

తెలంగాణ కేసరి ప్రతినిధి హనుమకొండ జిల్లా.



ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ బూర్స పోచయ్య అన్నారు. శనివారం నాడు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో అవమానాలకు,అన్యాయాలకు ఆదివాసీలు గురవుతున్నారని ,ఆదివాసీలకు సరైన న్యాయం జరగడం లేదని అన్నారు. 1-8-2024 రోజున భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు)ఎస్టీ,ఎస్సీ విద్య,ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో సంచలనమైన తీర్పు ను వెలువరించిందనీ,ఉద్యోగ రిజర్వేషన్లలో వర్గీకరణ చేసుకునే అధికారం మన భారత రాజకీయ వ్యవస్థ లో రాష్ట్రాలకు ఇస్తూ తీర్పును వెలువరించిందనీ ఆయన అన్నారు. ఉద్యమ చైతన్యంలో ఆలోచనలు పెరిగి ఆదివాసిలలో కొందరు లంబాడి, లంబాడా,బంజారా,సుగాలీల వలసలపై దృష్టి పెట్టారని,ఇతర రాష్ట్రాల నుండి వలసలు విపరీతంగా పెరిగాయనియన అన్నారు. ఇకనైనా ఈ కులాలను జనాభా ప్రాతిపదికన కాకుండా,సామాజిక నేపథ్యంలో జరిగే జనాభాను దృష్టిలో ఉంచుకొని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడిందెబ్బ) జాతికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్లు సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,గుర్రాల రవీందర్,పెండూరి పుష్ప రాణి,ఆగబోయిన రవి,పొడెం బాబు,గొగ్గల గొప్పయ్య,సోయా రాజేందర్,పోడెం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 20న కాంగ్రెస్ సేవాదళ్ దశాబ్ది ఉత్సవాలు ...

**సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్**



తెలంగాణ కేసరి ప్రతినిధి హనుమకొండ జిల్లా.

హైదరాబాద్ గాంధీ భవన్ లో ఈనెల 20న తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సేవాదళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొ ండలోని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో సేవాదళ్ నాయకులతో సమావేశం జరిగింది. మెహన్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి సేవాదళకార్యకర్తల కృషి మరువ లేనిదని కొనియాడారు. ఉత్సవాలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అధ్యక్షతన జరుగుతాయని చెప్పరు. వరంగల్ జిల్లా నుండి సేవాదళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చర్లకొండ సదానందం, సెక్రెటరీ ఆదినారాయణ, నాయకులు కరుణ కంటి అరుణ,పల్లపు యాదగిరి, గుల్లపెల్లి సురేందర్ గౌడ్, దొమ్మటి రాజేష్ గౌడ్, సయ్యద్, సోమయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవులు శాశ్వతం కాదు...

**పోలీసులు రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పని చేస్తున్నారు**



హైదరాబాద్ – తెలంగాణ కేసరి ప్రతినిధి

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండవ విడత దళిత బంధు కోసం దళితులు చేస్తున్న ధర్నాకుమద్దతు తెలిపిన పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నాం పోలీస్ యంత్రాంగం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పని చేస్తోంది పోలీసులు అనవసరంగా దాడి చేస్తే చర్యలు తప్పవు దళితులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది దళితులకు రావాల్సిన డబ్బులను ప్రభుత్వం ఫ్రీజ్ చేసింది దళితబంధు పథకానికి హుజురాబాద్ నియోజకవర్గాన్నికేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగాంచుకున్నారు దళితబంధు లబ్ధిదారులు ఆహ్వానిస్తేనే పాడి కౌశిక్ రెడ్డి ధర్నాలో పాల్గొన్నారు లాఠీ ఛార్జ్ లతో పోరాటాన్ని ఆపలేరు. 5000 మందికి కేసీఆర్ ప్రభుత్వం దళిత బంధు డబ్బులను లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల అకౌంట్లను ఫ్రీజ్ చేసింది . ప్రభుత్వం వెంటనే ఫ్రీజ్ చేసిన అకౌంట్ల నుంచి లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చే విధంగా బ్యాంకులకు అదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కార్మిక క్షేత్రంలో నరేందర్ రెడ్డికి ట్రస్మా మద్దతు

– ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తా..

– పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోమొదటి ప్రాధాన్యత ఓటు వేసిభారీ మెజారిటీ తో గెలిపించండి

– మంచిర్యాల జిల్లా కేంద్రంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం





తెలంగాణ కేసరి ప్రతినిధి – కరీంనగర్

కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్మిక క్షేత్రమైన మంచిర్యాలో ట్రస్మా బాద్యులు తనకు సంపూర్ణ మద్దతు తెలుపడం ఆనందంగా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. శనివారం నస్పూర్ శ్రీరాంపూర్ లతో పాటు సింగరేణి కార్మికులతో పాటు... మంచిర్యాల పట్టణంలో పలు విద్యాసంస్థలలో టీచర్లను పట్టబద్ధులను కలిసి తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలుపాలని కోరారు.. అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని.. 3 లక్షల 36 వేల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని.. 40 రోజుల తక్కువ సమయంలో ఓటరు నమోదు ప్రక్రియలో తమ సిబ్బంది అహర్నిశలు కృషి చేసారని వారికి అభినందనలు తెలిపారు .. గతంలో కంటే ఎక్కువ శాతం నమోదు అయ్యేవిధంగా పట్టభద్రులకు అవగాహన కల్పించిన అధికార యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు.. అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 76,000 జగిత్యాలలో 36,000 సిద్దిపేటలో 34,000 మంచిర్యాలలో 28,567 పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారని వెల్లడించారు.. పట్టబద్రులు చింతించాల్సిన అవసరం లేదని నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 లోపు ఎలక్షన్ కమిషన్ మళ్ళీ అవకాశం ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి పట్టభద్రుడు వినియోగించుకోవాలని కోరారు.. గత నెలరోజుల నాలుగు ఉమ్మడి జిల్లాల పర్యటనలో ఎన్నో సమస్యలు తన దృష్టికి వచ్చాయని... ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తానని.. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగాన్ని బలోపేతం చేస్తానని అన్నారు... ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక డి ఏ ను విడుదల చేసిన.. మిగిలిన మూడు డిఏలు ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని.. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.. 010 పద్దు ద్వారా ఉద్యోగులకు వేతనాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేటు విద్యాసంస్థలలో పని చేస్తున్న హెల్త్ కార్డుల మంజూరి తో పాటు.. కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని అన్నారు మంచిర్యాల ప్రాంతంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు 60 శాతం స్థానిక యువతకు కృషి చేస్తానని అన్నారు..

TELANGANA KESARI: Printer, Publisher and Owned by KESARI VENKATESHWAR RAO, Published from: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad-20,Telanagana State.

Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: KESARI VENKATESHWAR RAO,RNI NO: APTEL/2009/29307 Call: 7989127901. telangananakesari1997@gmail.com

తెలంగాణ కేసరి
ఆదివారం 10 నవంబర్ 2024

## తెలంగాణ రాష్ట్రహిందూ ఆధ్యాత్మిక బృహత్ మేళ సేవా సమ్మేళన కార్యక్రమం

### ప్రదర్శన లో పాల్గొన్న బిజెపి నాయకులు





**తెలంగాణ కేసరి ఉప్పల్ నవంబర్ 9**

హిందూ ధార్మిక సేవా సంస్థ మరియు ఇన్నియేటివ్ ఫర్ మోరల్ అండ్ కల్చరల్ ఫౌండేషన్ తెలంగాణ శాఖ వారి ఆధ్వర్యంలో గురువందన్, కన్యావందన్, వృక్షావందన్, గో వందన్ కార్యక్రమాలు, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, పాల్గొని వివిధధార్మిక సంస్థలు, సేవా భారతి గో సేవతి, శ్రీ సత్య సాయి సేవ సమితి అనేక రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలని వీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ జ్యోతి పాఠశాల డైరెక్టర్ వేములకొండ విజ్ఞాన్, అదేవిధంగా విద్యారణ్య మోడల్ హై స్కూల్స్ కరస్పాండెంట్ శీలం సోమశేఖర్, లిటిల్ బర్డ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ సురేందర్ గౌడ్, బిజెపి రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలుగొండ నారాయణదాసు, కార్యక్రమ నిర్వహకులు కే శ్రీకాంత్ రెడ్డి, రామ్మూర్తి, రాజశేఖర్ రెడ్డి, నిరంజన్, రామేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### –జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**తెలంగాణ కేసరి మంచిర్యాల నవంబర్ 9**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు విశిష్టమైన చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్య అందించడంతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

### –జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**తెలంగాణ కేసరి మంచిర్యాల నవంబర్ 9**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వారు దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 5, 6 ,17 వార్డులు, మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 5వ వార్డులలో ఆయా మున్సిపల్ కమిషనర్లు సతీష్, మారుతీ ప్రసాద్ లతో కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున కుటుంబ సభ్యుల సర్వే లో వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున కుటుంబ సభ్యుల సర్వే కార్యక్రమం కొనసాగుతుందని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 10,000 లకు పెంచాలి

**రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6000పెన్షన్ పెంపు హామీ వెంటనే అమలు చేయాలి**
**పెన్షన్ పెంపు కోసం డిసెంబర్లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం**
**ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య**



**తెలంగాణ కేసరి నిజామాబాద్ (ప్రతినిధి), నవంబర్ 09 :**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఉమ్మడి నిజామాబాదు(కామారెడ్డి, నిజామాబాదు) జిల్లా కమిటీల సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏశాల గంగాధర్ అధ్యక్షతన శనివారం బోధన్ పట్టణంలోని టి టి డి కల్యాణమండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 10,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచుతామని హామీ ఇచ్చి ఎందుకు పెంచడం లేదన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆసరా లబ్ధిదారులను మోసం చేస్తుందని విమర్శించారు. పెన్షన్ పెంపుతో పాటు ఇతర హామీల అమలు కోసం డిసెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. దేశంలో 15 శాతం మంది వికలాంగులున్నారని అన్నారు. వికలాంగులకు సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలం చెందుతున్నారని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం , 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయాని అన్నారు. 2015లో కేంద్రం ప్రభుత్వం యాక్సెసబుల్ ఇండియా క్యాంపెయిన్ను ప్రారంభం చేసిందని, 2018 నాటికి ప్రభుత్వ కార్యాలయలు అవరోధ రహితంగా మారుస్తామని చెప్పిన కేంద్రం 2024 నాటికి కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. చత్తీస్గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేస్తున్నారని, దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్స్ అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ సహాయం అందుతున్న ప్రయివేట్ సంస్థల్లో 5శాతం ఉద్యోగాలు వికలాంగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సకలాంగుల క్రీడాకారులకు ఇస్తున్న ప్రాధాన్యత వికలాంగులు అయినా క్రీడాకారులకు ఇవ్వడం లేదన్నారు. వికలాంగుల క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యలకు సర్టిఫికెట్స్ ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రం పొందెందుకు 2016 ఆర్ పి డి చట్టానికి సవరణలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక విద్యా పాలసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక, గ్రామీణ పరిశోదనా సంస్థ 2014లో నివేదిక ప్రకారం 44 శాతం మంది పిల్లలు అభ్యాసన కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. హెల్త్ వరల్డ్ నివేదిక ప్రకారం 78శాతం మంది అటిస్టిక్ పిల్లలు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. వికలాంగుల విద్యా పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లెప్రసీ వ్యాధి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ మానసిక ఆరోగ్య సర్వే 2015–16రిపోర్ట్ ప్రకారం 10.6 శాతం మంది మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, 70శాతం మందికి వైద్యం అందుబాటులో లేదన్నారు. రైల్వేని ప్రయివేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రైల్వే లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు జాబ్ కార్డ్స్ ఇచ్చి,200రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సమగ్రఅభివృద్ధి కోసం పాలకులు ఎందుకు కృషి చేయడం లేదన్నారు. నూతన విద్యా విధానం అమలు చేయడం వలన వికలాంగులు చదువులకు దూరం అవుతారని అన్నారు.

ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షులు యం బస్వారాజు పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖలో సమస్యలు పేరుకుపోతున్నాయని అన్నారు. 33 జిల్లాలో ఇంచార్జి అధికారులతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేస్తూ గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖలో అవసరమైన స్టాఫ్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో వికలాంగుల పరికరాలు తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమలు చేస్తామని అన్నారు. జిల్లాలో వికలాంగులకు ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ జారి చేసి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్ పి ఆర్ డి నిజామాబాదు జిల్లా అధ్యక్షులు గైని రాములు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి డి సాయిలు,రాష్ట్ర కమిటీ సభ్యులు పి కవిత, బి సంగప్ప, ఉమ్మడి జిల్లా నాయకులు రాం పటేల్,ఎస్ కే నజీర్, కృష్ణ,ఇ.గంగారాం, గోపాల్, సంగీత,రాకేష్ వర్మ, లక్ష్మి, భాను, గంగబోయి, సాయమ్మ, సాయిలు, లకన్ సింగ్, సురేష్, నారాయణ, సంగ్రామ్, సాగర్ బాయి, దత్తు, కృష్ణ లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**
**–సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి**



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి నవంబరు 9**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు రాష్ట్రస్థాయి అధికారులకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణపై పలు సూచనలు సలహాలను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అందజేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)పై, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పూర్తిచేసుకుని శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా సర్వే నమోదు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించడానికి అవసరమైన సమాచారం సేకరణ కొరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ అందుకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై విస్తృత అవగాహన ప్రజలకు కల్పించాలని తెలియజేశారు. శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్ల కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యుమరేటర్లు సేకరించే డాటా ఖచ్చితత్వాన్ని కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 150 కుటుంబాలకు ఒక ఏన్యూమరేటర్ చొప్పున కేటాయించాలని, సూపర్వైజర్లను జిల్లా అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లో మొత్తం 56 అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలియజేశారు. ఎన్యూమరేటర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అదనంగా ఏన్యూమరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, సూపర్వైజర్లతో, జిల్లా అధికారులతో నిరంతరం పర్యవేక్షణ జరపాలని, డాటా ఎంట్రీ చేయడానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎన్యూమారేటర్లకు కావలసిన సామాగ్రిని అందుబాటులో ఉంచాలని, వారికి తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహాశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పర్యటించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లు ఎదుర్కొనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో గోపాల్ డీఈఓ గోవిందరాజులు, డి ఆర్ డి ఎ పి డి చిన్న ఓబులేసు,సిపిఓ లక్ష్మయ్య, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన

**తెలంగాణ కేసరి మంచిర్యాల నవంబర్ 9**

జిల్లాలోని మంచిర్యాల పట్టణం చున్నంబట్టి వాడ–సాయి కుంట ప్రాంతంలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్కార్ స్థాయి రాజకీయ నటన కౌశిక్ రెడ్డిది-ప్రణవ్.

- దళిత బంధు రెండవ విడత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.
- రాజకీయ పబ్బం గడుపుకోవడానికే కౌశిక్ డ్రామాలు.



**హుజురాబాద్ తెలంగాణ కేసరి నవంబర్ 09**

తన రాజకీయ స్వలాభం కోసం దళితులను అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి డ్రామాలు చేస్తున్నాడని,ఎమ్మెల్యేగా అతను శనివారం ప్రవర్తించిన తీరు రాజకీయాల్లో దిగజారుడుతనానికి నిదర్శనమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరణతో పేరుతో పక్కా పథకం ప్రకారం డ్రామా ఆడాడని,రెండవ విడత దళిత బంధు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. దళిత బంధు రావడానికి ప్రభుత్వ పెద్దలతో ఇప్పటికే అనేకమార్లు సంప్రదింపులు చేశామని,దళితుల జోలికి వస్తే ఊరుకోమని తీవ్రంగా హెచ్చరించారు. భారాసా పార్టీ వారు నడుపుతున్న డ్రామా కంపెనీలో కౌశిక్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని,రెండేళ్ల పాటు ఎమ్మెల్సీ,విప్ గా అధికారంలో ఉండి దళిత బంధు ఎందుకు ఇవ్వలేదు అనే ప్రశ్నకు ఇప్పటికి సమాధానం లేదని అన్నారు. ఎమ్మెల్యే పదవిలో ఉన్న వ్యక్తి పోలీస్ అధికారుల పట్ల వ్యవహరించిన తీరు బాధాకరమని ఇలాంటి చిల్లర వేషాలు వేసి హుజురాబాద్ ప్రజల గౌరవాన్ని తగ్గిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి,టిపిసిసి ఎస్సీ సెల్ అట్రాసిటీ రాష్ట్రఇంఛార్జి తిప్పారపు సంపత్,కొలుగురి కిరణ్,సంధమల్ల బాబు,లావణ్య,పూదరి రేణుక,పర్లపల్లి నాగరాజు, సుంకరి రమేష్,ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన అనాజిపురం విద్యార్థులు



**తెలంగాణ కేసరి,యాదాద్రి భువనగిరి,నవంబర్ 09**

ఈనెల 7న సూర్యాపేటలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 ఖో–ఖో బాలురు మరియు బాలికల విభాగంలో పోటీల్లో భువనగిరి మండలం అనాజిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవర్ధన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో పదవ తరగతి విద్యార్థి గణేష్,బాలికల విభాగంలో పదవ తరగతి విద్యార్థిని అనుష మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థిని శ్రీవల్లిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మంజులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం,అనాజిపురం గ్రామ మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం,గ్రామ పెద్దలు అభినందించారు.

## రాచకొండని పర్యటక కేంద్రంగా ప్రకటించాలి

### డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపేల్లి బాలక్రిష్ణ



**తెలంగాణ కేసరి మునుగోడు నియోజకవర్గం నవంబర్ 9:**

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య నారాయణపురం మండల మహాసభ శనివారం రోజు దొంతగొని అమరేందర్ అధ్యక్షతన మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభ కి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపేల్లి బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ రాచకొండలో ప్రకృతి ఉన్నటువంటి రాచకొండని పర్యటక కేంద్రం ప్రకటించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులని ఉద్యోగాలు ఇస్తా అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా రానున్న రోజుల్లో విద్యా వైద్యం, ఉపాధి కోసం డివైఎఫ్ఐ చేసే పోరాటంలో యువతి , యువకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, సుర్వి కిరణ్, డివైఎఫ్ఐ మండల నాయకులు గాజుల మహేష్ ముప్పిడి శ్రీకాంత్, సుక్క స్వామి, ముప్పిడి వెంకటేష్, చెరుకు వెంకటేష్ సుర్వి మహేందర్, మల్లెపెల్లి సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మదర్ డైరీ డైరెక్టర్

**తెలంగాణ కేసరి,రామన్నపేట,నవంబర్ 09**

మండలంలోని నిధాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండరాజు గౌడ్ శనివారం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో నల్గొండ రంగారెడ్డి జిల్లా మదర్ డైరీ డైరెక్టర్ మందడి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కొండ మల్లయ్య,కొండ ఆంజనేయులు,కొండ శ్రీను తదితరులు ఉన్నారు.



తెలంగాణ కేసరి
తెలుగు దిన పత్రిక



## ఇంటి యజమాని గన్నోజి లింగమూర్తి నుండి వివరాలు సేకరించి నమోదు చేసిన కలెక్టర్



**తెలంగాణ కేసరి నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి నవంబరు 9**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సిబ్బంది కచ్చితమైన సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం తెలకపల్లి మండలంలోని చిన్న ముద్దునూరు, రామ్ రెడ్డి పల్లి గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా పరిశీలించారు. చిన్న ముద్దనూరు గ్రామంలో వేమిరెడ్డి బుచ్చారెడ్డి ఇంటి వద్ద సిబ్బంది నమోదు చేసిన సర్వే వివరాలను కలెక్టర్ పరిశీలించారు.

రామ్ రెడ్డి పల్లి గ్రామంలో గన్నోజి లింగమూర్తి ఇంటి వద్ద కుటుంబ సభ్యుల వివరాలను కలెక్టర్ స్వయంగా తెలుసుకొని సర్వే ఫారం ను కలెక్టర్ బాదావత్ సంతోష్ నమోదు చేశారు. శనివారం నుంచి ప్రారంభమైన ఈ సర్వేలో సిబ్బంది ఎటువంటి తప్పుల్లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూసమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా గ్రామాల్లోని ప్రతి ఇంటిని సర్వే మొదలు పెట్టాలని సూచించారు. సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. కుటుంబ యజమాని అందించిన సమాచారాన్ని సేకరించి వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఇంటి సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. రోజువారి సేకరించిన సర్వే ఫారాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయించే ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి రామ్ లాల్, తహసిల్దార్ జాకిర్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ వెంకటయ్య, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## దళిత బంధు ఇవ్వాలని అడిగితే దౌర్జన్యంగా అరెస్టు చేయడం తగదు



**హుస్నాబాద్/హుజురాబాద్ తెలంగాణ కేసరి, నవంబర్ 09**


హుజురాబాద్ నియోజకవర్గంలోని దళిత కుటుంబాల కోసం రెండో విడత దళిత బంధు కోసం పోరాటం చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై, రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్ని, దౌర్జన్యంగా అరెస్టు చేయించడం తగదని, దళితుల పక్షాన పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడిని ఖండిస్తున్నట్లు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ పట్టణంలో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని శనివారం సాయంత్రం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో పేద దళితుల పక్షాన పోరాడితే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. దళిత బంధు నిధులు విడుదల చేయాలని దళితులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని, దళితులపై దౌర్జన్యంగా దాడి చేసి అరెస్ట్ చేసిన కాంగ్రెస్ సర్కార్ తీరు సరైంది కాదన్నారు. దళిత బంధు ఇవ్వాలని ప్రజాస్వామ్య పద్ధతిలో అడగడం కూడా నేరమేనా, ఒక ఎమ్మెల్యేతో ఈ విధంగా ప్రవర్తించడం గ్రహనీయమన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని, హుస్నాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికీ రెండవ విడత దళిత బంధు డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న 10 లక్షల కంటే ఎక్కువ మోతాదులో 15లక్షలు, 12లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలకు తెరలేపి ప్రజలను వంచించడానికి ఉత్తుత్తి బాండ్లను రాసిచ్చి, చివరకు దేవుడిని వదలకుండా కాంగ్రెస్ నాయకులు ఆలయాల్లో చేసిన ప్రమాణాలు బూటకమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా అని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలు చేయటం చేతగాని రేవంత్ రెడ్డి సర్కార్.. అడిగిన వారిపై దాడులు చేసే సంస్కృతి మానుకోవాలన్నారు. ఇలాంటి తాటాకు చెప్పులకు బిఆర్ఎస్ పార్టీ భయపడబోదన్నారు. అరెస్టు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మల్లాపూర్ లో ఎం ఎం టి ఎస్ రైళ్ల స్టాప్ కోసం స్థల పరిశీలన చేసిన దక్షిణ మధ్య రైల్వే అధికారులు

**తెలంగాణ కేసరి ఉప్పల్ నవంబర్ 9**

డిఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్ మల్లాది ఆదేశాల మేరకు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే డివిజన్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ డీకే సింహ ఆధ్వర్యంలో మల్లాపూర్ లో ఎమ్ ఎమ్ టి ఎస్ రైళ్ల టాప్ కోసం పరిశీలించారు. ఆగస్టు 12వ తేదీన మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, అన్నపూర్ణ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటార్ల శేఖర్ బాబు, కేశవరం కుమార్ లు దక్షిణ మధ్య రైల్వే డిఎం కోఆర్డినేటర్ శ్రీనివాస్ మల్లాదిని కలిసి వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే. అలాగే మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసి విన్నవించుకున్నారు.

మల్లాపూర్, హెచ్ బి కాలనీ, నాచారం ప్రాంత వాసులకు అనుకూలంగా ఉంటుందని వివరించారు సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ మల్లాది ఇటీవల జరిగిన జనరల్ బాడీ మీటింగ్లో ఈ విషయమై ప్రస్తావించగా అందరూ అంగీకరించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం రైల్వే అధికారులు స్థల పరిశీలన చేశారు. మల్లాపూర్ లో ఎం ఎం టి ఎస్ రైళ్ల స్టాక్ కోసం స్థల పరిశీలన చేయడం పట్ల మల్లాపూర్ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు



# సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**–రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

తెలంగాణ కేసరి మంచిర్యాల నవంబర్ 9

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జి.హెచ్.ఎం.సి. కమీషనర్ ఇలంబర్తి, ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో రాష్ట్రంలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన, అన్ని వర్గాల అభ్యున్నతికి సరైన నిర్ణయాలు తీసుకొని అవసరమైన ప్రణాళికలు తయారు చేసి అమలు చేసేందుకు సర్వే చేపట్టబడుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఇండ్ల జాబితాల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, ఎన్యుమరేషన్ బ్లాక్లో కేటాయించిన ప్రకారం సర్వే నిర్వహించాలని, ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్లకు డాటా సేకరణ పర్యవేక్షించేందుకు ఒక సూపర్వైజర్ను నియమించడం జరుగుతుందని, ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సూపర్వైజర్లు సందర్శించి వివరాలను పున: పరిశీలించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లకు సర్వేకు అవసరమైన ప్రతి సామాగ్రిని సమకూర్చాలని, సర్వే వారంలో కుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన సర్వే బృందాలకు సిపిఓ నోడల్ అధికారిగా వ్యవహరించాలని, మైనర్ సమస్యలు జిల్లా, రాష్ట్రస్థాయికి తెలియజేయాలని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, సర్వే సమయంలో కుటుంబంలో ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు రేషన్ కార్డు అందుబాటులో ఉంచుకునేలా తెలియజేయాలని, ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్ను అట్టి ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు అధికారులకు మార్గనిర్దేశం చేయాలని, పర్యవేక్షకులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సర్వే ఉద్దేశ్యం ప్రజలకు అవగాహన కల్పించాలని, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. సర్వే ప్రక్రియ ఉద్దేశం ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని,



ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్ మీడియాల ద్వారా ప్రజలకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే గురించి ప్రజలందరికీ తెలిసే విధంగా హోర్డింగులు ఏర్పాటు చేయాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి అధికారులతో సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని, జిల్లాలోని ప్రతి ఇంటి నుండి కుటుంబ సభ్యుల వివరాలు తప్పనిసరిగా సేకరించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున ఎన్యుమరేటర్లకు సర్వే ఫారములు కొరత లేకుండా అందజేయాలని, డాటా ఎంట్రీ కేంద్రాలు పూర్తి వసతులతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అంగన్వాడి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, సూపర్వైజర్లు, పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తా

- మిగిలిన రైతులకు డిసెంబర్ 9లోపు పూర్తి ఋణమాఫీ చేస్తాం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రాథమిక సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి





**తెలంగాణ కేసరి,రామన్నపేట,నవంబర్ 09**

రామన్నపేటలో ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు కృషిచేస్తానని జిల్లా ఇంచార్జ్ మంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. శనివారం రామన్నపేటలో 3.5కోట్లతో నూతనంగా నిర్మించిన పిఏసిఎస్ భవనాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రైతుల ప్రతి సమస్యను తీర్చడానికై ప్రభుత్వం కృతనిచ్చయంతో ఉందని, 22 లక్షల మంది రైతులకు ప్రభుత్వం ఋణమాఫీ చేసిందని,మిగిలిన వారికి డిసెంబర్ 9లోపు పూర్తి ఋణమాఫీ చేస్తామని అన్నారు. దేశంలో ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే ఋణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సేనని అన్నారు. రైతులు తేమ లేకుండా ధాన్యం,పత్తిని తీసుకురావాలని ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని,రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వడ్ల కొనుగోలు విషయమై రైస్ మిల్లర్లతో శుక్రవారం సిఎం సమక్షంలో సమావేశం జరిగిందని,గత ప్రభుత్వం మిల్లర్లకు బాకీ విషయం మాకు ఎలాంటి సంబంధంలేదని,ప్రస్తుతం సర్ ఛార్జీలు పెంచామని తెలిపారు. రైతులు పండించే పంటలకు ప్రభుత్వమే 3వేల కోట్ల రూపాయలతో పంటల బీమా ఏర్పాటు చేయబోతుందని తెలిపారు. రైతాంగాని ఎన్ని కష్టాలు వచ్చిన తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. నేతన్నల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని,త్రిఫ్ట్ ఫండ్ కింద 100 కోట్ల రూపాయలు మజూరు చేశామన్నారు. చేనేతల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,చేనేత పెండింగ్ నిధులను సత్వరం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రద్దు అయిన ఆప్కోను పునరుద్దరించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చేనేత సంఘాలలో పేరుకపోయిన చేనేత వస్త్రాలు వెంటనే కొనుగోలు చేయాలని జౌళిశాఖఅధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్రం నుండి వచ్చే వివిధ పథకాలను అమలు చేయకపోవడంతో సహకార సంఘాలు కోట్లాది రూపాయలు నష్టపోయాయని అన్నారు. చేనేత ద్వారా రాష్ట్రంలోని ఆడబిడ్డలకు నాణ్యమైన స్త్రీ శక్తి చీరల పంపిణీ చేస్తామని తెలిపారు. స్వంత నిధులతో నూతన హంగులతో పిఏసిఎస్ భవనం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు. భవనానికి అవసరమైన సిసి రోడ్డు,గోదాం తదితర సౌకర్యాలను ఏర్పాటుకు ఎమ్మెల్యే ద్వారా వచ్చినచో నిధులు వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.....

చేనేత ఆప్కాబ్ ను పునరుద్ధరించి నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వారి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం మంత్రిని కోరారు. వెనకబడిన రామన్నపేటను అన్నిరంగాలలో అభివృద్ధికై నూతన పథకాలను మంజూరు చేయడానికి, ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి,డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,డిఏఓ గోపాల్,సిఈఓ ఆర్.శంకర్ రావు,ఎన్.శ్రీధర్,పిఎసిఎస్ ఛైర్మన్ లు నంద్యాల బిక్షంరెడ్డి,రాఘవరెడ్డి,సిఈఓ జంగారెడ్డి,తహాశీల్దార్ లాల్ బహదూర్,ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్,జినుకల ప్రభాకర్,గంగుల రాజిరెడ్డి,పూస బాలకిషన్,తిమ్మాపురం మహేందర్ రెడ్డి,గుత్త నర్సిరెడ్డి,ఎండి రేహాన్,గాదె శోభారాణి,గోదాసు శిరీష్ పృధ్వి,మదూరి జ్యోతి,రాపోలు నర్సింహ్మా,జెల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పై డ్రామాలు ఆడుతున్న అధికార ప్రతిపక్ష పార్టీలు

**అప్పుడు అధికారంలో ఉన్నప్పుడు ఇవ్వకుండా బీఆర్ఎస్ మోసం చేస్తే**

**అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు వ్వకపోవడానికి గల ఆంతర్యం ఏమిటి?**

**దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్న అధికార ప్రతిపక్ష పార్టీలు తక్షణమే క్షమాపణ చెప్పాలి**

**దళిత బంధు నిధులు బేషరతుగా విడుదల చేయాలి**

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు కొలుగూరి సూర్య కిరణ్**

**సైదాపూర్ తెలంగాణ కేసరి రిపోర్టర్ నవంబర్ 9:**

దళిత బంధు పేరిట హుజూరాబాద్ లో అధికార ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేయడం సిగ్గుచేటని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద గత ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దానికి ప్రత్యేకమైన అకౌంట్ తీసి పది లక్షల రూపాయలు అకౌంట్లలో వేసి మొదటి విడత కింద ఐదు లక్షలు మంజూరు చేసి రెండవ విడత మంజూరు చేయకుండా అకౌంట్లను ఫ్రీజింగ్ చేసి టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తేనే రెండవ విడత దళిత బంధు నిధులు మంజూరు అవుతాయని ఓట్లు దండుకొని కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఈ విషయంపై సంవత్సర కాలం నుండి పట్టించుకోలేదు ఇట్టి విషయమై దళిత సంఘాలు మరియు దళిత బంధు సాధన సమితి ధర్నాలు రాస్తారోకోలు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి ఆందోళన ఉధృతం చేసిన క్రమంలో దీనిని పావుగా వాడుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు పైలెట్ ప్రాజెక్టు కింద డబ్బులు మంజూరు అయి అకౌంట్ లలో డబ్బులు ఉన్నా కూడా ఈ పథకాన్ని రెండవ విడత ఎందుకు ఇవ్వడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గారు ఈ



విషయమై ఎందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించ లేకపోతున్నారు తక్షణమే తెలపాలని డిమాండ్ చేశారు రెండు పార్టీల మధ్య జరుగుతున్న గొడవకు మధ్యలో దళితులు ఇబ్బందులు పడుతున్నారు అసలు ప్రభుత్వానికి ఈ పథకాన్ని కొనసాగించే ఉద్దేశం ఉందా లేదా దరఖాస్తులు ఇవ్వాలని ఒకరు అధైర్య పడొద్దు ఆదుకుంటాం అని మరొకరు పోటాపోటీగా పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు తప్ప అసలు ఈ పథకాన్ని ఇచ్చేది ఎవరు? ఆపేది ఎవరు? స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వ పెద్దల పైన మరియు కాంగ్రెస్ నాయకుల పైన ఉంది దళిత బంధు పేరిట రాజకీయాలు మాని పరిష్కారం దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేస్తున్నాం

## సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**తెలంగాణ కేసరి,యాదాద్రి భువనగిరి,నవంబర్ 09**

హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వే పూర్తి అయ్యేవరకు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకుని వెళ్లారని,ఇదే రీతిలో సమగ్ర కుటుంబ సర్వేను కూడా కోరారు. జిల్లాలో ప్రాజెక్టడ్ హౌస్ హెూల్డ్ 247356,ఉండగా ఇప్పుడు 255713 ఇండ్ల కు స్టిక్కర్ వేయడం జరిగిందన్నారు. ఈ సర్వే లో 178 మంది అధికారులను ఫీల్డ్ మీద ఉంచడం జరిగిందని,1782 ఎన్నిమరేటర్లు సర్వే ప్రక్రియలో ముమ్మరంగా పాల్గొనడం జరిగిందన్నారు. 10 మంది ఎన్యుమరేటర్ కు ఒక సూపర్వైజర్ గా విధులు నిర్వహించారన్నారు. 178 మంది సూపర్వైజర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రతి మండలానికి ఒక జిల్లా అధికారిని నియమించడం జరిగిందన్నారు. ఎన్యూమరేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని,విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా విజయవంతమైన ఆర్ వి ఫౌండేషన్"మెగా రక్తదాన శిబిరం"



**తెలంగాణ కేసరి ప్రతినిధి మేడిపల్లి, నవంబర్,09**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ వి ఫౌండేషన్ సౌజన్యంలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన "మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ అద్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ.. తుంగతుర్తి రవి ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నాడని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అందులో జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. రేవంతన్న జన్మదిన సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి నిర్వహించడం సంతోషకరమణి, అలాగే తుంగతుర్తి రవి %=ఎ% ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామజిక కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలను పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,సుమారు 200 మందికి పైగా దాతలు రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## సేవే మార్గంగా ప్రతి అడుగు ముందుకు వేస్తూ..దివ్యాంగుల అడుగుల కోసం నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తున్న శ్రీ కృష్ణా యూత్..!!

**దివ్యాంగులకు ఉచిత వీల్ చైర్లు పిణీ చేసిన శ్రీ కృష్ణ యూత్ అడ్వైజర్ /వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ వైభవ్ కృష్ణ గౌడ్.**



**తెలంగాణ కేసరి ఘట్కేసర్, నవంబర్, 09**

మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని అన్నోజిగూడ గ్రామం పోచారం పంచాయితీ కేఎల్ మహేందర్ నగర్ వికలాంగుల కాలనీలో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి విచ్చేసి ప్రారంభించారు. శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్. ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యంగా,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ఎప్పుడు ఇలాంటి మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ఆకాంక్షించారు. శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ గత 24 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతూ ప్రతి ఏటా తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నమని తెలిపారు. శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో 32 మంది దివ్యాంగులకు ఉచిత వీల్ చైర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి – బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,9వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి,దత్త సాయి,రామ్,దినేష్,అరుష్,ధీరజ్,సుహాస్,వికలాంగుల కాలనీ సీనియర్ నాయకులు మొరిగాడి నర్సింహ గౌడ్, మొక్క ఉపేందర్ గౌడ్,అర్బన్ లోకల్ బాడీ వికలాంగుల అధ్యక్షులు ఆకుల లింగమల్లు యాదవ్,బాల నర్సయ్య, మైసయ్య,భిక్షపతి,పి.శతకోటి,రాజుగౌడ్, సిహెచ్ కిష్టయ్య,దాసరి బాబు,రాంబాబు, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్,మూర్తి,శ్రీ కృష్ణ యూత్ అడ్వైజర్ డి.రాజు,సునీల్ విశ్వనాథ్,గిరిబాబు,చైర్మన్ బాలరాజ్ ముదిరాజ్,మాజీ అధ్యక్షులు బాలకృష్ణ,భాస్కర్,యూత్ సభ్యులు సతీష్,రాజు,శివానంద్ రెడ్డి,భరత్,తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట సిపిఎం మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నిక



**తెలంగాణ కేసరి,రామన్నపేట,నవంబర్ 09**

సిపిఎం రామన్నపేట మండల కార్యదర్శిగా రెండవసారి బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల మహాసభలో హాజరైన మండల ప్రతినిధులు మరోసారి వెంకటేశంను నూతన మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. మునిపంపుల గ్రామానికి చెందిన వెంకటేశం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా, మండల కార్యదర్శిగా,నకిరేకల్ డివిజన్ కార్యదర్శిగా,జిల్లా ప్రథమ కార్యదర్శిగా,రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమంలో పనిచేసి గత మహాసభలో సిపిఎం మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారని శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యుడు జల్లెల పెంటయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు.

**సీపీఎం నూతన మండల కమిటీ**

21 మందితో రామన్నపేట మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా బొడ్డుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా జల్లెల పెంటయ్య ,కూరేళ్ళ నరసింహ చారి,బోయిని ఆనంద్ ,బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్ ,కందుల హనుమంతు,జంపాల అండాలు,మండల కమిటీ సభ్యులుగా మీర్ ఖాజా అలీ ,గాదె నరేందర్, గన్నెబోయిన విజయభాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్ ,ఎండి రషీద్, వేముల సైదులు, మేడి గణేష్ ,గొరిగె సోములు, బొడిగె రజిత, ఎర్రోళ్ల లక్ష్మమ్మ ను మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

**మండల సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదం**

సీపీఎం మండల మహాసభ సందర్భంగా పలు ప్రజా సమస్యల బలమైన పోరాటాలు నిర్వహించాలని మహాసభలో తీర్మానం చేశారు. రామన్నపేటలో ఏర్పాటు చేయ తలపెట్టిన ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయవద్దని రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చి ఖాళీ డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని,చిట్యాల నుండి భువనగిరికి నాలుగు లైన్ల రోడ్డును వేయాలని,ధర్మారెడ్డి పిలాయిపల్లి కాలువలను పూర్తి చేసి రైతాంగానికి నీరు ఇవ్వాలని,రామన్నపేట నియోజకవర్గం పునర్ ఏర్పాటు చేయాలని,మూసి కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి మూసి నీటికి బదులుగా గోదావరి జలాలను ధర్మారెడ్డి ,పిల్లాయిపల్లి, ఆసిఫ్ నహర్ కాలువల ద్వారా అందించాలని ,పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానం చేయడం ఝరిగిందని తెలిపారు.